

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 192 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 20 నవంబర్ 2025 | వెల : 4/-

- మృతుల్లో అగ్రనేత దేవ్‌జీ!
- నిన్నటి ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మా మృతి చెందినట్లు డీజీ వెల్లడి
- వివిధ జిల్లాల్లో 50 మంది మావోయిస్టు సానుభూతిపరుల అరెస్ట్
- ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీలోకి మావోయిస్టుల చొరబాట్లు పెరిగాయన్న పోలీసులు

# ఏవోబీలో తుపాకుల మోత

## మారేడుమిల్లి అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టుల మృతి.. నిన్న హిడ్మా.. నేడు దేవ్‌జీ





ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా ధృవీకరించారు. ఈ ఏడుగురిలో ముగ్గురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని సమాచారం. మృతులను మావోయిస్టులు జోగారావు అలియాస్ టెక్ శంకర్, సీత అలియాస్ జ్యోతి, సురేశ్, గణేశ్, వాసు, అనిత, షమ్మిగా పోలీసులు గుర్తించారు.

## బీజేపీపై తప్పుడు పోస్టులు

# పెడితే కేసులు పెడతాం

- పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక
- ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు
- బీజేపీపై ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వాలని సూచన
- బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరిక



హైదరాబాద్

పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ. 5 కోట్ల పరువు నష్టం దావా - మిగతా3లో




## నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

- మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
- రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు
- నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చింది
- దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉంది
- ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారు.
- నేను చిన్నప్పుడే తమిళం నేర్చుకుని ఉండాల్సింది
- కోయంబత్తూరు సభలో ప్రధాని మోదీ భావోద్వేగం

# ఎన్నికలకు ముహూర్తం!

- తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు
- ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయం
- 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ
- 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం
- 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ
- డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం
- పంచాయతీ ఎన్నికలకు.. నవంబర్ 25 కల్లా నోటిఫికేషన్!
- 2 రోజుల్లోగా డెడికేటెడ్-కమిషన్ నుంచి ప్రభుత్వానికి నివేదిక




హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రేపటి నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల - మిగతా3లో



## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

- బంగ్లాదేశ్ కీలక నిర్ణయం
- షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్
- రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు

## ఇందిరమ్మే స్ఫూర్తి..

# కోటి మందికి చీరలు



- దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధీ
- దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు
- అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారు
- బ్యాంకుల జాతీయం, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమైంది
- పాకిస్తాన్‌తో యుద్ధం సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ

హైదరాబాద్

తెలంగాణలో ఇందిరమ్మ చీరల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు సీఎం రేవంత్.. చీరలను అందించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి చీరలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలను ఇవ్వనున్నారు. తొలి దశలో నేటి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో - మిగతా3లో



## వీడిన ఉత్కంఠ..

- బీహార్ ఎన్డీయే శాసనసభాపక్ష నేతగా నితీశ్ కుమార్ ఖరారు
- నితీశ్‌ను కూటమి నేతగా ఎన్నుకున్న ఎమ్మెల్యేలు
- పాట్నాలోని గాంధీ మైదానంలో ప్రమాణ స్వీకారం చేయనున్న నితీశ్
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200కు పైగా స్థానాలు గెలిచిన ఎన్డీయే కూటమి

# బీ కేర్‌ఫుల్!

- వచ్చే రెండ్రోజులు మరింత చలిగాలులు..
- మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం
- కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి
- బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయి

హైదరాబాద్

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో - మిగతా3లో



# ఏవోబీలో తుపాకుల మోత

అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ తెల్లవారుజామున భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ కూడా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా విజయవాడలో ధ్రువీకరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని, వారిని ఏరివేసేందుకు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా మద్వితో పాటు మరో ఐదుగురిని మట్టుబెట్టినట్లు డీజీ వివరించారు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే మరణించారని, ఆయన్ను పట్టుకుని చంపారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నట్లు డీజీ తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మొత్తం 50 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. వీరిలో ముగ్గురు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 23 మంది ప్లాటూన్ సభ్యులు ఉన్నారు. అరెస్టయిన వారి నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో దాడులు పెరగడంతో మావోయిస్టులు ఏపీలోకి ప్రవేశిస్తున్నారని, ఈ క్రమంలోనే పట్టుబడుతున్నారని ఆయన తెలిపారు. నిన్న పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను ఇవాళ విజయవాడలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మహేశ్ చంద్ర లడ్డా మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం మేరకు పోలీసులు కూంబింగ్ చేపట్టి.. మావోయిస్టుల కదలికలను గమనించారు. నవంబర్ 17న ఒక ఆపరేషన్ ప్రారంభించాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు.

ఇక ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మంది మావోయిస్టులను అరెస్టు చేశామన్నారు. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజనల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నట్లు తెలిపారు. పట్టుబడ్డ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

# నాకంటే ముందే బిహార్ గాలి తమిళనాడులో

తనకంటే ముందే బిహార్ గాలి తమిళనాడుకు వచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. తనను పలకరించేందుకు రైతులు తమ చేతి కండువాను ఊపడంతో ఆ భావన కలిగిందని పేర్కొన్నారు. బుధవారం తమిళనాడుకు వెళ్లిన ఆయన కోయంబత్తూరులో నిర్వహించిన సభలో మాట్లాడారు. "నేను వేదికపైకి రాగానే.. రైతులు తమ చేతికండువాను గాల్లోకి ఊపారు. నేను రావడానికి ముందే బిహార్ గాలి ఇక్కడకు వచ్చిందని ఆ దృశ్యం చూడగానే అనిపించింది" అని రైతులు, జౌళిరంగ కార్మికులను ఉద్దేశించి మోదీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కోయంబత్తూరు జౌళిపరిశ్రమ కీలకంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రాంతానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్నారని గుర్తుచేశారు. వ్యవసాయం తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే దిశగా పయనిస్తోందని వెల్లడించారు. "ఇక్కడ నేను ఒక ఎగ్జిబిషన్ చూశాను. అందులో చాలామంది రైతులతో మాట్లాడే అవకాశం లభించింది. మెకానికల్ ఇంజినీరింగ్, పీహెచ్‌డీ చదువుకొన్న వారు కూడా వ్యవసాయం చేస్తున్నారు. నాసాలో ఉద్యోగం వీడి వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్నవారిని చూశాను. అలాగే వారు యువతకు నైపుణ్యాలు నేర్పుతున్నారు. నేను ఇక్కడకు రాకపోయి ఉంటే.. ఇవన్నీ మిస్‌అయ్యే వాడిని. ఈ విషయాన్ని నేను బహిరంగంగా అంగీకరిస్తున్నాను. ఈ సందర్భంగా వారి ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నాను. రానున్న రోజుల్లో దేశ వ్యవసాయరంగంలో అనేక మార్పులు



రానున్నాయి. అవి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనున్నాయి" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ నెల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే 243 అసెంబ్లీ స్థానాలకుగానూ.. 202 సీట్లతో కూటమి ప్రభంజనం సృష్టించింది. ఇక తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిని ఉద్దేశించే ప్రధాని మోదీ ఆ వ్యాఖ్యలు చేశారు.

**పీఎం కిసాన్ నిధులు విడుదల**

తాను చిన్నతనంలోనే తమిళ భాష నేర్చుకుని ఉండాల్సింది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరులో బుధవారం జరిగిన దక్షిణ భారత సేంద్రియ రైతుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఓ రైతు నాయకుడి తమిళ ప్రసంగం తనను ఎంతగానో ఆకట్టుకుందని, కానీ అది పూర్తిగా అర్థం కాకపోవడంపై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.

సదస్సులో రైతు నాయకుడు పీఆర్ పాండియన్ తమిళంలో ప్రసంగించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, "పాండియన్ ప్రసంగం తమిళంలో ఉండటం వల్ల అద్భుతంగా ఉంది. కానీ, అది నాకు పూర్తిగా అర్థం కాలేదు. ఇది చూశాక, చిన్నప్పుడే నేను తమిళం నేర్చుకుని ఉంటే బాగుండేదనిపించింది" అని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలకు సభకు హాజరైన రైతుల నుంచి పెద్దయెత్తున చప్పట్లు లభించాయి. పాండియన్ ప్రసంగాన్ని తనకు హిందీ లేదా ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని గవర్నర్ ఆర్.ఎన్. రవిని కోరినట్లు తెలిపారు. ఇదే వేదికపై నుంచి ప్రధాని మోదీ 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' తాజా విడత నిధులను విడుదల చేశారు. "ఈ రోజు, దేశవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.18,000 కోట్లు జమ చేశాం. ఈ పథకం కింద ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతులకు అందించాం" అని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన కోయంబత్తూరు, ఇప్పుడు ప్రకృతి వ్యవసాయంలో నాయకత్వ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధాని ప్రశంసించారు. అనంతరం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సందర్శించి, రైతులతో ముచ్చటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా ఈ ఏడాది రైతులకు రూ.10,000 కోట్ల ప్రయోజనం చేకూరిందని, పశుపోషకులు, మత్స్యకారులు కూడా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో సాంకేతిక సమావేశాలు, ప్రదర్శనలు ఉంటాయి.

# వీడిన ఉత్కంఠ..

**పాట్నా:** ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ క్రమంలో నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. ఈ క్రమంలో బిహార్ సీఎం అభ్యర్థి ఉత్కంఠ వీడింది. రేపు బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధిపతి నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రులుగా బిజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ప్రమాణ స్వీకారం చేయనున్నారంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఎన్డీయే శాసనసభా పక్ష నేతగా నితీశ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు నితీశ్‌ను కూటమి నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరికాసేపట్లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన లేఖ సమర్పించనున్నారు. నితీశ్ కుమార్ రేపు పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది.



పాట్నాలోని గాంధీ మైదానంలో ఆయన ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరగనుంది.

అయితే, బిహార్ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమై.. ఎన్‌డీఏ కూటమి నేతలు ఆధిక్యంలో ఉండగా రాష్ట్రానికి తదుపరి సీఎం ఎవరు? అనే ప్రశ్న తలెత్తింది ఆ సమయంలో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి నితీష్ కుమారేనంటూ జేడీయూ ట్వీట్ చేసింది. కొద్ది సేపటికి ఆ ట్వీట్‌ను డిలీట్ చేసింది. దీంతో మహారాష్ట్ర తరహా పాలిటిక్స్‌ను కమలం పెద్దలు బిహార్‌లో అప్లయి చేస్తున్నారనే ఊహాగానాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్డీఏ కూటమి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూటమి నేతలు బిహార్ సీఎంగా నితీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నితీష్ కుమార్ తదపరి సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయడం లాంఛనమైంది. రేపే నితీష్ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ప్రభుత్వం అంగరంగవైభవం ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు వెలుగులోకి వచ్చిన జాతీయ మీడియా కథనాలు హైలెట్ చేశాయి. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 200కు పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో భాగమైన బీజేపీ 89 స్థానాల్లో, జేడీయూ 85 స్థానాల్లో, ఎల్జేపీ (పాశ్వాన్) 19 స్థానాల్లో గెలుపొందాయి. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ ఈ ఎన్నికల్లో పరాజయం పాలైంది. జేడీయూ 25 స్థానాల్లో గెలుపొంది ప్రతిపక్ష హోదాను నిలబెట్టుకుంది.

# శబరిమల బస్సులు: కేరళ వర్సెస్ తమిళనాడు

**చెన్నై:** శబరిమలకు నడిచే ప్రైవేటు బస్సుల విషయంలో తమిళనాడు వర్సెస్ కేరళ అన్నట్లుగా పరిస్థితులు మొదలయ్యాయి. దీంతో 10 రోజుల పాటు కేరళకు బస్సులను నడిపేది లేదంటూ తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు భీష్మించుకున్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల ఇప్పటికే తమకు రూ.22 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రైవేట్ బస్ ఆపరేటర్లు చెబుతున్నారు.

**వివాదమేంటి??**

శబరిమల సీజన్ ప్రారంభం కావడంతో.. ఎప్పటిలాగే తమిళనాడు ప్రైవేటు బస్ ఆపరేటర్లు కేరళకు సర్వీసులను ప్రారంభించారు. నిజానికి ప్రభుత్వ రవాణా సంస్థలు నడిపే బస్సుల సంఖ్య డిమాండ్‌కు అనుగుణంగా లేకపోవడంతో.. ఆ భర్తీని ప్రైవేటు బస్ ఆపరేటర్లు తీరుస్తున్నారు. 150 వరకు బస్సులు తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువస్తుంటాయి. అయితే.. ఈసారి సీజన్ ప్రారంభమైనా.. తమిళనాడు బస్ ఆపరేటర్లకు



కేరళ రాష్ట్ర రవాణా శాఖ పర్మిట్లు ఇవ్వలేదు. పర్మిట్లు లేకుండా.. ఆల్-ఇండియా టూరిస్టు అనుమతి పత్రాలతో తమ రాష్ట్రంలోకి వచ్చే బస్సులకు భారీ జరిమానాలు విధించింది. దీంతో.. బస్ ఆపరేటర్లు కేరళకు బస్సులు నడిపేది లేదని తేల్చిచెప్పారు. 10 రోజుల క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రైవేటు బస్సుల యజమానుల సంఘం అధ్యక్షుడు ఎన్.అంబలగన్ మీడియాకు తెలిపారు.

**కేరళీయులకూ ఇబ్బందులే..**

అయ్యప్ప భక్తులను శబరిమలకు తీసుకువచ్చే ప్రైవేటు బస్సులు.. తిరుగు ప్రయాణంలో తమిళనాడుకు వచ్చే కేరళీయులకు సేవలు అందిస్తున్నాయి. తమిళనాడులోని వేర్వేరు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ బస్సులు సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ విషయంలో భక్తులు, ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, కేరళ సర్కారు ప్రైవేటు బస్సులకు పర్మిట్లు ఇవ్వాలని, ప్రైవేటు బస్ ఆపరేటర్లపై వేధింపులను ఆపాలని అంబలగన్ డిమాండ్ చేశారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, మినీ బస్సులకు కూడా అనుమతినివ్వాలని కోరారు. ఇందుకోసం కేరళ సర్కారుతో చర్చలకు సిద్ధమని పేర్కొన్నారు.

## రాహుల్ కు ప్రముఖుల లేఖ
## అనవసర ఆరోపణలు వద్దని సూచన

**న్యూఢిల్లీ :** భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది. ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు.ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు.ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు.ఎస్ఐఆర్‌పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు.ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత

లబంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని



యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది.

పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

## హిందూ మహిళలు విల్లు రాయాలి..
## ఆస్తి వివాదాలపై సుప్రీంకోర్టు

దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ



నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ%-%లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

## ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి
## బెదిరించడం క్రూరత్వమే: బాంబే హైకోర్టు

**ముంబై:** ఆత్మహత్య చేసుకుంటానని జీవిత భాగస్వామి పదే పదే బెదిరించడం క్రూరత్వమేనని హైకోర్టు తెలిపింది. అలాంటి పరిస్థితుల్లో వైవాహిక సంబంధాన్ని కొనసాగించడం అసాధ్యమని పేర్కొంది. ఒక వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. మహారాష్ట్రకు చెందిన దంపతులకు 2006లో వివాహమైంది. అయితే వైవాహిక గొడవల వల్ల 2012 నుంచి వారిద్దరూ విడిగా నివసిస్తున్నారు. భార్య తనను అనుమానించడంతోపాటు ఆత్మహత్యకు పాల్పడతానని పదే పదే బెదిరిస్తున్నదని భర్త ఆరోపించాడు. భార్య నుంచి విడాకులు కోరుతూ కుటుంబ కోర్టును ఆశ్రయించాడు. కాగా, 2019లో విడాకుల పిటిషన్‌ను కుటుంబ కోర్టు తిరస్కరించడాన్ని ఆ వ్యక్తి బాంబే హైకోర్టులో సవాల్ చేశాడు. ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జీవిత భాగస్వామి ఆత్మహత్య చేసుకుంటానని పదేపదే బెదిరించడం క్రూరత్వానికి సమానమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బెంచ్ ప్రస్తావించింది. మరోవైపు అలాంటి పరిస్థితుల్లో శాంతియుత వాతావరణంలో వైవాహిక సంబంధంలో జీవిత భాగస్వాములు కొనసాగడం అసాధ్యమని బాంబే హైకోర్టు తెలిపింది. ఆ దంపతులు దశాబ్ద కాలంగా విడివిడిగా నివసిస్తుండటంతో వారి మధ్య సామరస్యపూర్వక పరిష్కారం లేదా సయోధ్య సాధ్యం కాదని ధర్మాసనం భావించింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తికి విడాకులు మంజూరు చేసింది. అయితే సెటిల్‌మెంట్ కింద భార్యకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, రెండు ఫ్లాట్‌ల యాజమాన్యం హక్కులు ఆమెకు బదిలీ చేయాలని ఆ వ్యక్తిని ధర్మాసనం ఆదేశించింది. గతవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

# ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి

**ఇందిరాగాంధీకి నివాళులర్పించిన అబ్దేషి సదాలక్ష్మి**

**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** ఇందిరాగాంధీ నేటి యువతకు ఆదర్శనీయురాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుమారి అబ్దేషి సదాలక్ష్మి అన్నారు.ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ టీపీసీసీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అబ్దేషి సదాలక్ష్మి మాట్లాడుతూ...మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు.నాడు అభివృద్ధికి వేసిన బీజాలే నేడు మహా వృక్షాలయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.పేదల అభ్యుదయం,దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా దేశంలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఆమె తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే



ఈరోజు దేశం ప్రపంచ దేశాల స్థాయిలో అగ్రగామిగా నిలిచిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం,హరిత విప్లవం గరీబీ హటావో అని నినాదంతో ముందుకువెళ్లిన నాయకురాలు ఇందిరాగాంధీ అని ఆయన పేర్కొన్నారు. పేదరికాన్ని నిర్మూలించాలని నెహ్రూ ఆశయం మేరకు ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం తీసుకొచ్చారన్నారు.ఇందిరాగాంధీ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరువలేమన్నారు. దేశసేవకై తన జీవితాన్నే అంకితం చేసిన ఉక్కు మహిళ దేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి,అరుణదేవి శంకరమ్మ సూర్యకుమారి రహీమాబేగం అంజమ్మ సుశీల



సరిత శివలీల ప్రమీల రేవతి సుమాంజలి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# కేరళ లక్కీడ్రా' పేరిట సైబర్ నేరగాళ్లవల..రూ.56,299టోకరా

**ఆఫర్ గెలుచుకోవాలంటే ముందస్తుగా నగదు చెల్లించమంటే అది మోసమని గ్రహించాలి..**

**ఎస్సై రాజశేఖర్**

**మందమర్రి,నవంబర్19(సూర్యరేఖ)** సైబర్ నేరగాళ్లు సందర్భానికి తగ్గట్టుగా రోజుకో కొత్త కోణంలో నేరాలకు పాల్పడుతున్నారు.లక్కీడ్రా పేరుతో సైబర్ మోసం సర్కిల్ పరిధిలో వెలుగు చూసింది.మండలంలోని ఊరు రామకృష్ణాపూర్ వాసి యూట్యూబ్‌లో ప్రసారమైన 'కేరళ లక్కీడ్రా' పేరుతో చేసిన మోసపు వీడియోను చూసి ఏకంగా రూ. 56,299 పోగొట్టుకున్నాడు.లాటరీల పేరుతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు పలు మార్లు సూచించినప్పటికీ ఈ సంఘటన మరోసారి తీవ్రంగా హెచ్చరిస్తోంది. బాధితుడు యూట్యూబ్ లో కనిపించిన 'కేరళ లక్కీడ్రా' వీడియోను చూసి, అందులోని వివరాల మేరకు కేవలం రూ.20 చెల్లించి ఫోన్‌పే ద్వారా లాటరీ టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం బాధితుడి సెల్ కు గుర్తు తెలియని నెంబర్ నుండి వాట్సాప్ మెసేజ్ వచ్చింది.అందులో 'లక్కీడ్రా' ద్వారా ఐదు లక్షలు గెలుచుకున్నట్లు తెలిపారు.ఈ బహుమతిని పొందాలంటే 'ప్రాసెస్ ఫీజు'క్రింద రూ.4,999 చెల్లించాలని కోరగా, బాధితుడు ఆ మొత్తాన్ని చెల్లించారు.ఆ తర్వాత, మోసగాళ్లు అదే నెంబర్ కి మరోసారి పది వేలు, మరల ఇరవై వేలు చెల్లించాలని ఒత్తిడి చేయగా, బాధితుడు విడతలుగా ఆడబ్బులు కూడా పంపారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత మరల కాల్ చేసి డబ్బులు పంపమని ఒత్తిడి చేయడంతో, గెలుచుకున్న డబ్బులు వస్తాయనే ఆశతో బాధితుడు కోరిన మొత్తాన్ని చెల్లించాడు.చివరిగా రూ.7,799 కూడా పంపించడంతో,మోసగాళ్లు బాధితుడి నుండి మొత్తంగా 56,299 రూపాయ లు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ... జరిగిన మోసంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ప్రజలు ఇలాంటి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే 'మీరు లాటరీ/బహుమతి గెలిచారు' అనే సందేశాలను కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని బహుమతిని అందుకోవడానికి ప్రాసెసింగ్ ఫీజు ట్యాక్స్,ఇన్సూరెన్స్ వంటి ఏ కారణంతో డబ్బుఅడిగినా,అవి100 శాతం మోసపూరితమైనవిగా గుర్తించలని,మీ బ్యాంక్ వివరాలు,ఓటిపి సివివి వంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.ప్రజలు ఇలాంటి మోసాలకు గురైతే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో గాని సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్1930కు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.




## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి

# చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి

**అర్హులైన మహిళలకు అందజేయాలి**

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ



చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

## బీ కేర్‌ఫుల్!

-మొదటిపేజీ తరువాయి

తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు.

**బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు**

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని.. చిన్నారులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

## బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతాం

-మొదటిపేజీ తరువాయి

వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని ఆయన అన్నారు.

## ఇందిరమ్మే స్ఫూర్తి.. కోటి మందికి చీరలు

-మొదటిపేజీ తరువాయి

మహిళలకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారు. బ్యాంకుల జాతీయం, అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చి పేదలకు భూములు పంచినా, పేదలకు ఇండ్లు కట్టించినా అది ఇందిరమ్మకే సాధ్యమైంది. పాకిస్తాన్‌తో యుద్ధం సమయంలో ధీటుగా నిలబడి ఎదుర్కొన్న ధీశాలి ఇందిరమ్మ. దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరాగాంధే. ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. మహిళలకు పెట్రోల్ బంక్‌లు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలని యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులని చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుంది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేశాం. సోలార్ ప్లాంట్ మహిళలకే ఇస్తున్నాం. ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నాం. మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్లు కూడా ఆడబిడ్డలకే ఇస్తున్నాం. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. ఇందిరమ్మ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. మార్చి 1 నుంచి 8 న మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో పంపిణీ చేస్తాం. ఎవరూ ఆందోళన చెందొద్దు.. ప్రతీ ఆడబిడ్డకు చీరను అందిస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నాం. చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న నేపథ్యంలో రెండు విడతలుగా చీరలను పంపిణీ చేస్తున్నాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్ గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి అని పిలుపునిచ్చారు.వైఎస్సార్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసింది. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని నేను చెప్పాను. లబ్ధిదారులకు తప్పకుండా ఇళ్లు కట్టిస్తాం. ఇందిరా గాంధీ పాలన దేశానికి దిక్సూచి' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ఇక రైతుల ఇంటికే పాస్ పుస్తకాలు



**మహబూబ్ నగర్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న దాదాపు 5 వేలకు పైగా రైతులకు గత మూడు నెలలుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందడం లేదు. ఈ జాప్యం వల్ల రైతులు బ్యాంకు రుణాలు, రైతు భరోసా, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఆలస్యమైనా పాసుపుస్తకాలు అందరికీ తపాలా ద్వారా సరఫరా అవుతాయని.. రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ హామీ ఇచ్చారు.ప్రస్తుతం భూముల రిజిస్ట్రేషన్లు ఎక్కువగానే కొనసాగుతున్నప్పటికీ.. సంబంధిత రైతులకు సకాలంలో పట్టాదారు పాసుపుస్తకాలు అందకపోవడం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల వ్యాప్తంగా ప్రధాన సమస్యగా మారింది. ఈ ఆలస్యం కారణంగా రైతులు ముఖ్యంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత మూడు నెలలుగా భూముల రిజిస్ట్రేషన్లు చేసుకున్న వేలాది మంది రైతులకు పాసుపుస్తకాలు సరఫరా కావడం లేదు. మండల రెవెన్యూ కార్యాలయాల్లోని భూభారతి పోర్టల్ ద్వారా 5 వేలకు పైగా కొత్త రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీరందరికీ కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందాల్సి ఉంది. ఈ పాసుపుస్తకాలు లేకపోతే రైతు భరోసా, పీఎం కిసాన్, పంట రుణాలు , విత్తన రాయితీలు , ఎరువులు, వ్యవసాయ యంత్ర సామగ్రి రాయితీలు వంటి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రామాణిక పత్రంగా ఉండదు. దీంతో రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది.సాధారణంగా రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక నెలలోపే తపాలా ద్వారా కొత్త పాసుపుస్తకాలు రైతులకు చేరాలి. కానీ సాంకేతికపరమైన లేదా ప్రింటింగ్ సంబంధిత సమస్యల వల్ల గత మూడు నెలలుగా పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది. కొంతమంది రైతులు మీ-సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ మళ్లీ దరఖాస్తు చేసుకుని ఆర్థికంగా నష్టపోతున్నారు. మరి కొంత మంది కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురవుతున్నారు.రైతుల ఆందోళనపై కొల్లాపూర్ ఆర్డీవో భన్సీలాల్ స్పందిస్తూ కీలక ప్రకటన చేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకం అందజేయబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. పాసుపుస్తకాలు చిరునామాకు తపాలా ద్వారా రావడంలో కొద్దిగా ఆలస్యం జరిగినా.. ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సాంకేతిక సమస్యలు పరిష్కారమైన వెంటనే జారీ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు.ప్రభుత్వపరంగా భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం పూర్తి అయిన తర్వాత కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు ఈ జాప్యాన్ని త్వరగా పరిష్కరించి.. రైతన్నలకు రుణాలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# పశువైద్య విశ్వవిద్యాలయంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం




పాల్గొన్న రైతులు

**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.కిషన్ కుమార్ అన్నారు.21వ విడత నిధుల విడుదల సందర్భంగా పీవీ నరసింహ్మారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ క్యాంపస్‌లో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోయంబత్తూరులో జరిగిన దక్షిణ భారత సహజ వ్యవసాయ కార్యక్రమం వేదికగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు నిధులను విడుదల చేసిన ప్రత్యక్ష ప్రసార దృశ్యాలను ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు.రాష్ట్రం నలుమూలల నుంచి 100 మందికి పైగా రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రసంగం నిధుల విడుదల ప్రక్రియను రైతులందరూ ఎంతో ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాన మంత్రి-కిసాన్ సమ్మాన్ పథకం రైతుల జీవితాలలో తీసుకువచ్చిన మార్పులను వివరించారు.ఈ పథకం ద్వారా రైతులు పెట్టుబడి ఖర్చులను కొంత వరకు తగ్గించుకోగలుగుతున్నారనీ,సాగు ఖర్చులు తగ్గితే వ్యవసాయ లాభసాటి మారుతుందన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసోసియేట్ డీన్ డాక్టర్ డి.మాధురి మాట్లాడుతూ..రైతులను సాంకేతికతతో అనుసంధానం చేయడం ప్రాముఖ్యతను గురించి వివరించారు.ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించడం ద్వారా రైతులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై మరింత అవగాహన పెంచుకోగలుగుతారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం రైతులు,వ్యవసాయ నిపుణులు, ప్రభుత్వ అధికారుల మధ్య ఒక చక్కటి సమన్వయ వేదికగా ఉపయోగపడుతుందని విస్తరణ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు.సహజ వ్యవసాయ పద్దతులు వాటి ప్రాముఖ్యత,వివిధ పశుగ్రాసల సాగు యాజమాన్య పద్ధతులను డాక్టర్ సిహెచ్ రామకృష్ణ వివరించారు. అనంతరం కళాశాలలోని వివిధ పశుక్షేత్రాల సందర్శనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.కిషన్ కుమార్ విస్తరణ సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



అన్ని రంగాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చొరవ..

అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు




**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.అన్ని రంగాలను అభివృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడుతుందని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు.ఆయనతో పాటు చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,లతో కలిసి పాల్గొని పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు.అందులో భాగంగా పురపాలక సంఘం కార్యాలయ భవనం ప్రారంభోత్సవం,మణికొండ పురపాలక సంఘ పరిధిలో నిర్మించిన నూతన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ భవన నిర్మాణం కోసం రూ.1840 లక్షలుగా నిర్ణయించగా,ఇది మున్సిపల్ సాధారణ నిధుల కింద చేపట్టబడింది. ఈ నూతన భవనం ద్వారా ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో రూ.3.05 కోట్లతో వ్యయంతో నిర్మించిన అత్యాధునిక క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌ను ప్రారంభించామన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం,పందెం వాగుపై సుమారు రూ.99.50 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించనున్న స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ డ్రైన్ నిర్మాణం పూర్తయితే మణికొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు నుంచి శాశ్వత విముక్తి లభించనుందన్నారు.మణికొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని,మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారన్నారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్,కమిషనర్, తర ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కనీస పెన్షన్ నెలకు పదివేలు చెల్లించే విధంగా బిఎంఎస్ నాయకులు కృషి చెయ్యండి

సింగరేణి విశ్రాంత ఉద్యోగులు




**మంచిర్యాల,నవంబర్19(సూర్యరేఖ)** బొగ్గు గనులలో తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి,మృత్యు గృహాలలో 30 నుండి 35 సంవత్సరాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి తల్లికి సిరులు కురిపించి పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వేదనను అర్థం చేసుకుని కనీస పెన్షన్ నెలకు పదివేల రూపాయలు చెల్లించే విధంగా బిఎంఎస్ కేంద్ర నాయకులు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...సింగరేణి వ్యాప్తంగా 350 నుండి1000 రూపాయల లోపు పెన్షన్ పొందు తున్న పెన్షనర్లు వేలాది మంది ఉన్నారని,అట్టి పెన్షనతో భార్యాభర్తలు కూడా బతకలేని పరిస్థితులలో జీవనాన్ని సాగిస్తున్నారని, కనీసం రోగాలు నొప్పులు వస్తే వైద్య సౌకర్యాలు కూడా పొందలేక తనువు చాలిస్తున్నారని,ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈనెల 21న కేరళ రాష్ట్రంలో నీ కొచ్చిన్ లో గల తాజ్ మహల్ హోటల్లో జరిగే సీఎం పిఎఫ్ 185వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ పదివేలు చెల్లించే విధంగా నాయకులు డిమాండ్ చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి బొగ్గు పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్ ఇవ్వడానికి సూచనప్రాయంగా అంగీకరించాలని, పత్రిక ముఖంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని,కానీ వెయ్యి రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని అధికార పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కానీ ఎక్కడ ప్రకటించలేదనేది ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి,ఏ. గంగయ్య,గోపతి లక్ష్మణ్,జి శ్రీనివాస్ ఏ.రాజేశం, భూమయ్య పోసన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బస్సు జాతకు స్వాగతం పలికిన రాజేంద్రనగర్ మండల పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** సిపిఐ ప్రచార జాత డిసెంబర్ 26 ఖమ్మంలో జరిగే 100 సంవత్సరాల వార్షికోత్సవ సందర్భంగా బాసర నుంచి ఈ నెల 15 తేదీన బయలుదేరి బుధవారం చేవెళ్ల మీదుగా రాజేంద్రనగర్ మండలంలోకి వచ్చిన సందర్భంగా వారికి రాజేంద్రనగర్ మండలం పార్టీ ఘన స్వాగతం పలికారు.ఈ జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశు పద్మ,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లి ఉల్లి ఖాద్రి,రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి నరేందర్ ప్రసాద్ ప్రజానాట్య మండలి కళాకారుడు ఉప్పలయ్య,వారితో పాటు 16మంది కళాకారులు మహిళా కళాకారులకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రియాజ్,జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్,కన్నెగారి లక్ష్మిస్వామిగౌడ్,గండిపేట్ రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి ఎండి షఫీ,చింతకుంట కార్యదర్శి ఖాజా,సిపిఐ నాయకులు,వివిధ శాఖల నుంచి వచ్చిన శాఖ కార్యదర్శిలు,సహాయ కార్యదర్శులు,మహిళా సమైక్య అధ్యక్ష,కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..



**రాజేంద్రనగర్,నవంబర్19 (సూర్యరేఖ)** ఇందిరాగాంధీ ఆశయ సాధనే తమ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ అన్నారు.బుధవారం ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని సాయిబాబానగర్ చౌరస్తాలో భారత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని వివరించారు.ఇందిరాగాంధీ స్ఫూర్తితో తాము పని చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్ల వెంకటేష్,ఓం ప్రకాష్,మదన్ గౌడ్,కృష్ణ,మామిడి శెట్టి,శ్రీనివాస్,లక్ష్మారెడ్డి,అనిల్ ముదిరాజ్,రవి శంకర్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..




**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.భారత దేశపు తొలి మహిళా ప్రధానిగా దేశ సేవలో చేసిన కృషి చిరస్మరణీయమని మల్లయ్య పేర్కొన్నారు.ఆమె చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి రాము, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం..వెంటనే స్థలాలివ్వాలని డిమాండ్



**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి రహదారుల విస్తరణ పేరిట 2001లో నిర్వాసితులను బయటకు తరిమేశారు కానీ ఇప్పటి వరకు వారికి స్థలాలు,ఉపాధి ఏమీ ఇవ్వలేదని మజీద్ కాంప్లెక్స్ షాప్స్ యాజమాన్యం కమిటీ నేతలు శ్రీనివాస్,హరికిషన్ పాండే తీవ్రంగా ఆక్షేపించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేస్తూ గత సంవత్సరాలుగా నిర్వాసితులు న్యాయం కోసం తిరుగుతున్నా అధికారులు ప్రశ్నకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు.వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని స్పష్టం చేశారు.

# ఉప్పల్ లో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ జయంతి వేడుకలు

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,నవంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఎండి తోఫిక్ కంది ఆగి రెడ్డి, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బిక్కుమాల అంజయ్యగుప్తా కృష్ణరెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్,లింగంపల్లి రామకృష్ణ లూకాస్ జలీల్ పాషా చిల్కానగర్ ఉప్పల్ రామంతాపూర్ హబ్సిగూడ,నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్క పల్లి రాజేష్ ముదిరాజ్,ఎండీ.రఫిక్,బాకారం లక్ష్మణ్ శ్రీకాంత్ గౌడ్,విజయ్ కుమార్,జలీల్ పాష గణేష్ నాయక్,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి కంది శ్రవణ్ రెడ్డి,గరిక సుధాకర్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఖాజా భాయ్,ప్యాట మురళి ముదిరాజ్,బొట్టు రాజేష్,పాశికంటి నాగ రాజు బొక్క సురేష్,సుంకు శేఖర్ రెడ్డి సంధ్యారాణి, మంచాల రఘు,అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ,వెంకటేష్ సేటు జిత్తు ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి పకీర్ బోడిగే మల్లేష్,అన్వార్ పాషా,ఆఫ్జాల్ భాయ్ అఫ్రోజ్ రాజన్న రాజిరెడ్డి, నాగేశ్వర్ రావు సుధాకర్,ముత్యాల బాబు మిట్టు నాగమల్లయ్య కాశీం అంబికా సంధ్యా రాణి గాయత్రి శోభ సత్తన్న భాస్కర్ షాగా శ్రీధర్ కాశమల్ల శంకర్ అశోక్ చింటూ,ప్రశాంత్ రెడ్డి,వాసునాయక్, చింతకింది శ్రీనివాస్ సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ ,సాయికుమార్ ,బాబురావు,సాయికిరణ్,నందన్ రాజ్, మహేందర్ శంకర్,అస్లం,తూర్పాటి జంగ య్య జగదీష్,శ్రవణ్ కుమార్,టైల శ్రీను బాలాజీ రాము గౌడ్,పల్లె రమేష్,రామగౌడ్,శేఖర్ పిట్టల సాయిలు, అమరేశ్వరి గీత విజయ,శోభ బండారి జజ్యోతి, సాయిలు,రాముగౌడ్ సురేందర్ శేఖర్ తుంగ తిరుపతి సంతోష్ రెడ్డి,క్రాంతి కిషోర్ రావేం దర్ రెడ్డి, ఖాయం భాయ్,మహేష్ యాదవ్ రాఘ వేంద్ర ప్రసాద్,ఎండి జావీద్ సాయి లక్ష్మినారా యణ వి.మహేష్ యాదవ్ క్రాంతి చందునాయక్ షరఫుద్దీన్ మోహమ్మద్ ఆజీమ్ మోహమ్మద్ యూసుఫ్ నర్సింగ్ రావు,చలక నరేష్ మధుసూ దన్ చారి బాలరాజు,వెంకట్ రెడ్డి అనిత సోమ్ బాలమణి,రేణుక,సుశీలమ్మ,అశ్విని,నాని చిన్ని భారత్అమ్మ,లీలావతి,డివిజన్ యూత్, కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్,ఎస్సి సెల్ బి.సి. సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కి హెల్త్ కార్డులు ఇవ్వాలి

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు..**
**సమగ్ర సమాచారంతో రండి పరిశీలిస్తాం మంత్రి హామీ..**



**హైదరాబాద్,నవంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న లక్షలాదిమంది రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కి హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రమాద బీమా కల్పించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహకు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.నరసయ్యల నేతృత్వంలో వివిధ జిల్లాల ప్రతినిధులు మంత్రిని కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని,రియల్ ఎస్టేట్ కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,తెలంగాణ జిల్లాలలో, పట్టణ ప్రాంతాలలో,హైదరాబాదు నగర చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని రక్షించడానికి చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు.దీనికి స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడు తూ...సమగ్రమైన సమాచారం నివేదికతో మళ్లీ రాగలరని సూచించారు. అసంఘటితంగా ఉన్న రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కు ఏ విధంగా ప్రభుత్వం చేయూతనివ్వడానికి అవకాశం ఉందో ఆలోచిస్తామని ఆయన అన్నారు.గిగా వర్కర్స్ తరహాలో రియల్ ఎస్టేట్ అసోసియేట్స్ కూడా ప్రభుత్వం అండగా ఉండేందుకు అవకాశాలను పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు.అందుకు తగిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల డేటాతో వచ్చి వివరాలు సమర్పించాలని అసోసియేషన్ ప్రతినిధులకు తెలియజేశారు.మంత్రిని కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మణరావు బొమ్మ వెంకటేశ్వర్లు,పెగడ రమేష్ పెద్దపల్లి వనజ,జైపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మక్బూల్ అహ్మద్,మహమ్మద్ అబ్దుల్ అలీమ్,వినోద్ కుమార్,కోటరాజు,బసన్న బోయిన రాజేష్ దాయేటి శశి,తదితరులు ఉన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం





**భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ..**
**రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్**

**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్ అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లోనీ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ...దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రూపాయి మూల్యాంకణం రాజాభరణాల రద్దు బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. సామాజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు.గరీబీ హటావో నినాదంతో భారతదేశంలో గుడిసెలు లేని గ్రామాలను చూడాలని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సామ్రాజ్యాల్ని ప్రభుత్వంలో విలీనం చేసి బానిస విముక్తిని కలిగించడం,ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేయడం,ఇస్రోనిస్ సృష్టించి గుండుసూది నుంచి రాకెట్ వరకు సొంతంగా భారతదేశమే సృష్టించే విధంగా అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకొని ప్రపంచంలోనే అత్యుత్తమ మహిళా నేతగా ఇందిరాగాంధీ గుర్తింపు పొందారన్నారు. ఆమె చేసిన త్యాగాలు ఇప్పటికీ చిరస్మరణీయమని అన్నారు.గాంధీ కుటుంబం వల్లనే దేశం ప్రగతిపథంలో అగ్రరాజ్యాల సరసన నిలిచిందని చెప్పారు.ఆమె స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాజేంద్రనగర్ విలేజ్ ప్రెసిడెంట్ ముడుమాల శ్రీకాంత్, పతియర నరసింహ,గొడుగు సంజీవ, సాజిద్ పటేల్, మసూద్ పటేల్ చారి రాజేంద్రనగర్ యువజన కాంగ్రెస్ నాయకులు దుర్గరావు,మహేష్ నికిల్ మనోహర్ ప్రసాద్, బంటి,వినయ్,కిరణ్ అరుణ్ అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళులు..



**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...

దేశ నిర్మాణంలో,సామాజిక న్యాయ సాధనలో,పేదల సంక్షేమంలో ఇందిరాగాంధీ పాత్ర అపారమని గుర్తుచేశారు.ఆమె చూపిన ధైర్యం దూరదృష్టి, నాయకత్వం నేటికీ దేశానికి ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారుతెలిపారు.

ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు. నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పంపరిలక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు కన్నయ్య,ప్రసన్న, చాట్ల రాజేశ్వర్,రాజు,లడ్డు,కాళ్ళ గణేష్ అన్వర్ బాయ్,తేజపు ప్రసాద్,కాళ్ళ గణేష్,నర్సింలు,ఆకుల రవి,రవీందర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గణేష్ నాయక్,దోమకొండ శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి,వైద్య కిషన్ రావు, రాజాగౌడ్,పిల్లి మల్లేష్,జమీల్,సిద్ధికి,యూనుస్, శంకర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమప్రియ, లక్కపతిని గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి..



**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)** కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 44వ వార్డుకు చెందిన బాదం రాము ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.ఈ విషయాన్ని గమనించిన మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ద్వారా,బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్,చాట్ల రాజేశ్వర్, రవీందర్ గౌడ్,ఆకుల రవికుమార్,గజవాడ శంకరయ్య లక్కపత్ని గంగాధర్, పంతులు శ్రీనివాస్, గందే శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాందిపని కళాశాలలో ఘనంగా ఝాన్సీలక్ష్మిబాయ్ జయంతి వేడుకలు..




**కామారెడ్డి,నవంబర్19(సూర్యరేఖ)** ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో శ్రీసాందిపని కళాశాలలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలేఖ్య,ఏబీవీపీ జిల్లా ప్రముఖ్ బోయిని గిరి హాజరయ్యారు.ముఖ్యవక్తగా నందిగామ శ్రీలత పాల్గొని మాట్లాడుతూ...197వ ఝాన్సీ లక్ష్మీ భాయ్ జయంతి సందర్భంగా ఝాన్సీ రాణిలక్ష్మీభాయ్ గొప్ప తనం గురించి చెప్పడం జరిగింది.అతి చిన్న వయసులో వివాహం చేసుకుని అటు కుటుంబానీ చూసుకుంటూ ఆటు సమాజంలో బ్రిటిష్ పరిపాలనలో ప్రజలకు జరుగుతునటువంటి అరాచకాలను ఏదురు నిలిచి పోరాడింది.భారత దేశానికి రాణిలాగా నిలిచింది.సమాజంలో ఎన్నో రంగాలలో మహిళలు దూసుకోవెళ్తున్నారు కావున అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా అన్ని రంగాలలో ముందు ఉండి నడిపించాలిని సూచించారు.స్త్రీ అంటేనే ఓపికకి మారుపేరు అలాంటి స్త్రీ అనుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు.ధైర్య సాహసాలతో అమ్మాయిలు ఎలాంటి పనిని అయిన సాధించవచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయి,కళాశాల అధ్యక్ష కార్యదర్శులు యోగి,దుర్గ,ఏబీవీపీ నాయకులు సంజయ్,అల్తాఫ్,కృష్ణ,అక్షయ్,కౌశిక్,అజార్,విగ్నేష్, రిషి,సౌమ్య,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట**

**జిల్లాప్రతినిధి,నవంబర్19(సూర్యరేఖ)** జిల్లాలోని బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు.నేటి బాలలే రేపటి భావి,భారత పౌరులు అన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమశాఖ-జిల్లా బాలల సం క్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా స్థానిక సంస్థ హాజరై స్ఫూర్తిదాయక అభిప్రాయంతో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.





బాలల హక్కుల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్,ప్రణీత్, ఫణికుమార్, ఎస్.డీ.సీ రాజేందర్ గౌడ్,మిషన్ భగీరథ ఈఈ రంగారావు, డీపీఆర్వో ఎం.ఏ.రషీద్ ఇతర శాఖల జిల్లాఅధికారులు డిసిపివో కరిష్మా, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వకర్త నర్సింహులు,జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సఖి సిబ్బంది ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో పనిచేయని హైమాస్ట్ లైట్ల మరమ్మతులు చేయించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,నవంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ మెయిన్ రోడ్లపై గత కొన్ని రోజులుగా పనిచేయని హైమాస్ట్ దీపాల మరమ్మతుల పనులను గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బుధవారం బాగుచేయించారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో హైమాస్ట్ టు లైట్ల మరమ్మత్తులు ప్రారంభంఅయ్యాయి,ఈ సందర్భంగా మరమ్మతుల పనులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అధికారులతో కలిసి స్వయంగా పరివేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ. రవీంద్ర,కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి,సాయిగారు రఘుగౌడ్,తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలను కేటాయించాలని తాహసిల్దార్ కు వినతి



**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ కు బుధవారం మండల విలేకరులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా వార్తలు రాస్తూ గత10 సంవత్సరాల నుండి పత్రికారంగంలో పనిచేస్తున్న రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇప్పించడంలో గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు.గత నెల రోజుల క్రితం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు లెటర్ అందించడం జరిగింది.ఇప్పటివరకు కలెక్టర్ స్పందించడం లేదని రిపోర్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిజాంపేట మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టాలను ఇప్పించాలని రిపోర్టర్లు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ జీడి చంద్రకాంత్ గౌడ్, నవతెలంగాణ రిపోటర్ బండారి చంద్రయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ దుబాసి సంజీవ్,వి6 వెలుగు రిపోర్టర్ పెద్ద బోయిన స్వామి,ఉన్నారు.

## 108అంబులెన్స్ తనిఖీ చేసిన అధికారులు..



**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను జిల్లా అధికారి రవికుమార్,బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని యాక్సిడెంట్ల వివరాలను మందులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో వైరల్ ఫీవర్ కేసులు అధికం కావటంతో అప్రమత్తంగా ఉండాలని యాక్సిడెంట్ కేసులు పట్ల108 సిబ్బంధి పని తీరు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్వామి,నవీన్, ఉన్నారు.

## ధీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు



**మందమర్రి,నవంబర్19(సూర్యరేఖ)** పరాయి పాలకుల అణచివేతపై తిరుగుబాటు జరిపి, మాతృభూమి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించినడానికి సైతం వెనకాడని స్వాతంత్ర సమరయోధురాలు ధీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పిహ్వాల్,రాణి పిహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సింగరేణి పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఆమె వీరత్వాన్ని, పోరాట చరిత్రను స్మరిస్తూ నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడుతూ...విద్యార్థిని అంటే చదువు ఒకటే కాదని,భారతీయ సంస్కృతి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు.ఝాన్సీ లక్ష్మీబాయి1828 వారణాసిలో మణికర్ణికా తంబేగాలో జన్మించిన ఆమె భారత స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని,చిన్నతనం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించి ఆమె ధైర్యానికి దేశభక్తికి ప్రతికగా నిలిచారు.ఝాన్సీరాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858 జూన్లో మరణించారు.భారత దేశచరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర సమరయోధురాలిగా గౌరవించబడిందని,ఆమె ధైర్యం దూడ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని,విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు.రాజేష్ పిహ్వాల్ మాట్లాడుతూ... విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.జీవన్, దేవమ్మ,అనుపమ రూపాలత ఆశాజ్యోతి రవీందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## బాల్య వివాహాల నిర్మూలన సమిష్టి బాధ్యత..



**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్19 (సూర్యరేఖ)** జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన అందరు సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహారహిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.మహిళాభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ-జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా బాలలరక్షణ పట్ల,వారి విద్య,సంరక్షణ,ఎదుగుదల,జిల్లా ఆకృతిని ప్రతిబింబించేలా రూపొందించిన లోగోను కలెక్టర్ తన ఛాంబర్ లో బుధవారం ఆవిష్కరించారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని,బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగువార్,శ్రీను,ఆర్డీవో రామ్ చందర్,,డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్,ఫణి కుమార్,డీపీఆర్వో రషీద్,భగీరథ,ఈఈ రంగారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీధర్,కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్,జిల్లా బాలల సంరక్షణ అధికారిని కరిష్మా పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి..

**గ్రేటర్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్**



**ఉప్పల్,నవంబర్19(సూర్యరేఖ)**నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి.కర్ణన్ ని బుధవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు.ప్రధానంగా రైతు బజార్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు,అన్నపూర్ణ కాలనీకి ఆనుకొని ఉన్న హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు యొక్క బఫర్ జోన్ లో థీమ్ పార్క్ నిర్మాణం,ఎర్రకుంటలోని హిందూస్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుటకై,పటేల్ కుంట చెరువు పక్కనుండి రూ.కోటి 80లక్షల వ్యయంతో నిర్మించిన సివర్ లైన్ డైవర్షన్ పనులు ఇంకో పదిశాతం మిగిలి ఉన్నాయని, తొందరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది.అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ జోనల్ కమిషనర్ కి ఫోన్ లో అన్ని సమస్యలు పరిష్కరించాలని సూచించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ కు కార్పోరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బ్రిడ్జి బాగోలేదు మహాప్రబో.!

**ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన ఫలితం లేక పాయే.?**




**నిజాంపేట,నవంబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్కా చెరువు మత్తెడ వద్ద బ్రిడ్జి కుంగిపోవడంతో రాకపోకలు ప్రమాదకంగా మారాయి.అధికారులు ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటుచేసిన ఫలితం లేకుండా పోయింది.బ్రిడ్జి బాగాలేదు మహా ప్రబో అని మొత్తుకున్న బారీ వాహనదారులు నిర్లక్ష్యంగా వంతెనపై వెళ్తున్నారు.ప్రమాదం అని తెలిసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపన పోలేదు.గత రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు మత్తెడ వద్ద బ్రిడ్జి పూర్తిగా దెబ్బ తినడంతో ఎప్పుడు ఏ విధంగా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదమని తెలిసి అధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన వాహనదారులు మాత్రం అదే వంతెన పై నిర్లక్ష్యంగా వెళ్లడం జరుగుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఆవంతెనపై భారీ వాహనాలు వెళ్ళకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన వెలుగు గుట్ట శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ





స్వామివారి సేవలో పులకించిపోయిన భక్తులు..

**ఉప్పల్,నవంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగుగుట్ట శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం మాస శివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మికతతో పులకించిపోయింది. భక్తుల శివనామస్మరణతో వెలుగుగుట్ట దేవాలయం మారుమోగింది.కార్తీక నూనం పురస్కరించుకొని ఉప్పల్ హబ్సిగూడ ప్రాంతంలోని వెలుగుగుట్ట దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం మాస శివరాత్రి పురస్కరించుకొని వెలుగుగుట్ట ముల్లికార్జునస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణం భక్తుల కోలాహలం మధ్యన భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో,పాదరక్షలు లేకుండా అధిక సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణం చేసి భక్తిలో పులకించి పోయారు."ఓం నమః శివాయ"భగవన్ నామస్మరణతో పూజలు చేశారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈ.ఓ.పెద్దిగారి శ్రీకాంత్,అర్చకులు ఫణిశర్మ,ఉప్పల్ ఇన్స్పెక్టర్ కె.భాస్కర్,ఎస్సై చాడ సమతారెడ్డి, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,నేతలు బొప్పనపల్లి సుధాకర్రెడ్డి, గణేష్ నాయక్,ఆకారప అరుణ్ పటేల్,కంది శ్రావణ్ రెడ్డి,విజయకుమార్ మురళి రాజన్న కరిపే ఆనిల్ హాజరయ్యారు. కార్తీకమాసం సందర్భంగా మంగళ వారం రాత్రి మాస శివరాత్రి పురస్కరించుకొని ఉప్పల్ వెలుగుగుట్ట చుట్టూ స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.ఎంతో ప్రీతికరమైన ఈ పరమ పవిత్రమైన ఈ కార్తీక మాసమున భక్తుల కొంగు బంగారమైన వెలుగుగుట్టకు గిరిప్రదక్షిణ చేయడం ద్వారా గత జన్మల చెడు కర్మలన్నీ తొలగిపోయి కోరికలు నెరవేరుతాయని,మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తుంటారు. గిరిప్రదక్షిణ వలస సకల కర్మలు గ్రహ,మరిద్ర్య దోషములు తొలగి అష్ట ఐశ్వర్యాలు,మోక్షము కలిగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధిస్తుందన్నారు.అన్ని కొరికలు నెరవేరునని,భక్తులు ఇట్టి మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గిరిప్రదక్షిణంలో పాల్గొని వరమేశ్వరుని కృపను పొందారు.గిరి ప్రదక్షణలో పాల్గొన్న విశేష భక్తులకు నాయకులకు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆలయ ఈవో పెద్దిగారు శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..



**నిజాంపేట,నవంబర్19 (సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ108వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ దేశంలో గరీబీ హటావో అని దేశంలో బీద ప్రజలు ఉండద్దని చూసిన తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీని కొనియాడారు.ఆమె ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట సొమ్మ బాబు,సత్యనారాయణ రెడ్డి,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,సిద్దాగౌడ్,మోహన్ రెడ్డి, బన్నీగౌడ్,ఎదుగని అంజయ్య,కొమ్మట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,నవంబర్19 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బుధవారం గ్రామంలో అంతర్గత రోడ్లు బాగోలేనందున (సిఆర్ఆర్) నిధుల్లో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో గ్రామంలోని ఎస్సీకాలనీలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందని మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామంలో సిసి రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించామన్నారు. మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బక్కనగారి లింగంగౌడ్, దేశెట్టి లింగం,మెట్టు వెంకట్,మద్దికుంట శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక సాధనే లక్ష్యంగా పోరుబాట..

వెయ్యి మంది స్థానికులతో సంతకాల సేకరణ.





**మందమర్రి,నవంబర్19(సూర్యరేఖ)** దశాబ్దాలుగా వినియోగించుకున్న శ్మశాన వాటిక కబ్జాలకు గురవుతున్న తరుణంలో అట్టి భూములను రక్షించేందుకు పోరుబాట పట్టారు.మరణించిన తమ కుటుంబ సభ్యుల మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు తమ ప్రాంతంలో స్మశాన వాటిక లేకపోవడం వల్ల ఏడు దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా స్మశాన వాటిక సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.పట్టణంలోని యాపల్,అంగడి బజార్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు గత సుమారు 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేమిపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో కేకే 2 ప్రాంతం వద్ద ఉన్న స్థలాన్ని స్మశాన వాటిక కోసం ఉపయోగించారు.అయితే,ఇటీవల ఆస్థలం కూడా కబ్జాకుగురి కావడంతో సమస్య మరింత జటిలమైంది.స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు వాడవాడలా తిరిగి,పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంతకాల శిబిరంలో స్థానిక ప్రజలు వెయ్యికి పైగా పాల్గొని ఈ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సేకరించిన ఈ సంతకాలను తహసిల్దార్ కు అందజేసి,సమస్య తీవ్రతను తెలియజేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు.స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని,ప్రజల నుంచి విస్తృత మద్దతు పొందారు.స్మశాన వాటిక సాధించే వరకు తమ పోరాటాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

# హైదరాబాద్ ఉగ్రవాది మోహియుద్దీన్ సయ్యద్‌పై సబర్మతి జైలులో దాడి



**రాజేంద్రనగర్,నవంబర్19(సూర్యరేఖ)** గుజరాత్ లోని సబర్మతి సెంట్రల్ జైలులో హైసెక్యూరిటీ బ్యారక్ లో ఉన్న ఉగ్రవాది అహ్మద్ మోహియుద్దీన్ సయ్యద్‌పై ముగ్గురు ఖైదీలు దాడి చేశారు.జైలులో ఖైదీలు దాడి చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పలు కేసులో శిక్ష అనుభవిస్తున్న ముగ్గురు ఖైదీలు అనిల్ కుమార్, శివమ్ శర్మ,అంకిత్ నిందితులు కలిసి జిలానీపై దాడి చేయడంతో ముక్కు,కళ్లు ప్రాంతంలో గాయాలయ్యాయి.దేశభక్తిని చాటుకునేందుకే నిందితులు ఉగ్రవాది జిలానీపై దాడి చేశారని జైలు అధికారి వెల్లడించారు.దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు వెంటనే అప్రమత్తమై ఇరువురిని అదుపు చేశారు.ఈ క్రమంలో జైలులో టెన్షన్ వాతావరణం నెలకొంది.ప్రస్తుతం జిలానీకి జైలులోనే మెడికల్ వార్డులో చికిత్స అందిస్తున్నారు.ఇదిలా ఉంటే హైదరాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్ పోర్ట్ వ్యూకాలనీకి చెందిన జిలానీ చైనాలో ఎంబీబీఎస్ చదువుకున్నాడు. తరవాత దుబాయ్ లో ప్రాక్టీస్ చేశాడు.కానీ వైద్యంపై దృష్టి పెట్టకుండా ఉగ్రవాదంవైపు ఆకర్షితుడు అయ్యాడు.ఆముదం గింజల నుంచి ప్రమాదకరమైన రైసిన్ అనే ప్రమాదకరమైన విషాన్ని తయారు చేయడానికి ఇంట్లోనే అన్ని పరికరాలు ఏర్పాటు చేసుకున్నాడు.లక్షల మంది ప్రాణాలు తీసేందుకు మోహియుద్దీన్ భారీ ఉగ్రకుట్రకు ప్లాన్ చేశాడు.కానీ ఇంటిలిజెన్స్ అప్రమత్తం అవ్వడంతో కటకటాల పాలయ్యాడు.

# రాజకీయమంటే గుండాగిరి,విచ్చలవిడి అవినీతి, అరాచకాలు,ప్రవేట్ ప్రభుత్వ ఆస్తులు కబ్జా కాదు

ప్రజాసేవయే పరమావధిగా పనిచేయాలి..
దేవర శ్రీనివాస్



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్19(సూర్యరేఖ)** ఆర్జెడి నాయకులు బీహార్ లో చేసిన గుండాగిరి విచ్చలవిడి అవినీతి హత్యచారాలు అరాచకాలు ప్రవేట్,ప్రభుత్వ ఆస్తులు కబ్జా ఏప్పటికీ బీహార్ ప్రజలు మరిచి పోరని,భవిష్యత్తులో కూడా బీహార్ ప్రజలు మరిచిపోరని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్బంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 243 స్థానాల్లో దాదాపు 200 స్థానాల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.1989 నుండి 2010 వరకు లల్లూ ప్రసాద్ యాదవ్ గత 15 సంవత్సరాల నుండి బీహార్ ప్రజలకు గుండాగిరి, అటవీకి రాజ్యం నుండి విముక్తి చేసి సామాన్య ప్రజలకు ప్రజాస్వామ్య పాలనా ప్రజా సంక్షేమం విద్య వైద్యంతో అభివృద్ధి పదంలో బీహార్ ను నడిపిస్తున్న ఘనత బీజేపీ మోడీ,నితీష్ కుమార్ లదే అని కొనియాడారు.అందుకే బీజేపీ ఎన్డీఏను ఓట్ చోరీ అనీ రాహుల్ గాంధీ బీహార్ ప్రజల్లో విష ప్రచారం చేసిన,యువతకు ప్రభుత్వ ఉద్యోగలకు,బీహార్ ప్రజలకు అనేక ఉచిత నగదు ఆశ చూపిన ప్రజలు బీజేపీ నితీష్ కుమార్ పట్ల పూర్తి విశ్వసంతో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో 80శాతం అసెంబ్లీ స్థానాలు బీహార్ ప్రజలు అప్పగించారని తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణాలో కూడా ప్రజలు ఇదే విధమైన తీర్పు ఇస్తూ బీజేపీని ఆదరిస్తారని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేసారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలు..



**కామారెడ్డి,నవంబర్ 19(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దివంగత భారతదేశపు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పూలమాల వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ...దేశ అభ్యున్నతి కోసం చేసిన అపూర్వ సేవలను దేశ నిర్మాణంలో ఆమె పాత్ర అమోఘమైందని,ప్రజల సంక్షేమమే ఆమె రాజకీయ జీవితం యొక్క ప్రధాన ధ్యేయమైందనన్నారు. ఇందిరాగాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతో పాటు, వ్యవసాయ రంగం సహాపలు కీలక రంగాల్లో భారతదేశం స్వావలంబన దిశగా అడుగులు వేసిందని వారు పేర్కొన్నారు.అలాగే ఝాన్సీ లక్ష్మీబాయి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి,భారత మహిళా శక్తిని,సాధికార కాంక్షను ప్రపంచానికి చాటిన ధీరవనిత ఝాన్సీలక్ష్మీబాయి జయంతి సందర్భంగా వారి దివ్య స్మృతికి ఘన నివాళులు అర్పించామన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఉర్దొండ రవి,పంపరి శ్రీనివాస్, శంకర్ రావు,చాట్ల వంశీ,సాయిబాబా సలీం గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్,పిట్ల రాములు,రంగ రమేష్ నర్సోళ్ళ మహేష్, ఇమ్రాన్,కిరణ్, నిరంజన్,పండు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మరింత ఆలస్యం కానున్న అన్ని బైకుల్లో ఏబీఎస్

అన్ని ద్విచక్ర వాహనాల్లో జనవరి 1 నుంచి యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్స్ (ఏబీఎస్) తప్పనిసరి చేయడానికి ఉద్దేశించిన గడువును కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసే అవకాశం ఉంది. ప్రధాన ద్విచక్ర వాహన తయారీ కంపెనీలతో జరిగిన అనేక రౌండ్ల చర్చల తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఏబీఎస్ అమలుకు మరింత సమయం కావాలని కంపెనీలు కోరాయి. ఈ ఏడాది జూన్‌లో ఏబీఎస్ తప్పనిసరి నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. కానీ, ఇంత తక్కువ సమయంలో అవసరమైన మార్పులు చేయడం, విడిభాగాల లభ్యత వంటి సమస్యల గురించి కంపెనీలు ప్రభుత్వానికి వివరించాయి. దీనికోసం కనీసం ఏడాది సమయం కావాలని అభ్యర్థించాయి. ప్రస్తుతం 125సీసీ కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలకు మాత్రమే ఏబీఎస్ తప్పనిసరి నిబంధన ఉంది. అయితే, 125సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న వాటికి కంబైన్డ్ బ్రేకింగ్ సిస్టమ్ (సీబీఎస్) ఉంది. సాధారణంగా 125సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న టూవీలర్ల ధరలు తక్కువగా ఉంటాయి. ఏబీఎస్ తప్పనిసరి అనే నిబంధన కారణంగా ధరలు గణనీయంగా పెరుగుతాయి. దీనివల్ల ఈ విభాగంలో డిమాండ్ ప్రభావితం అవుతుందని కంపెనీలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ కమ్యూటర్ మోడళ్లపై ఏబీఎస్ అమర్చడం వల్ల ధరల పెరుగుదల వేల రూపాయల్లోనే పెరగవచ్చని అంచనా.

# పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సమస్యలపై పరిష్కారం





**ఖమ్మం జిల్లా,నవంబర్19(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ లో 19 బుధవారం ఉదయం10 గంటల నుండి 1:00 గంట వరకు పెనుబల్లి సబ్టేషన్ పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ నందు విద్యుత్ వినియోగదారుల లాకర్ కోర్టు ఫారం చైర్మన్ ఎన్ వి వేణుగోపాలచారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి,కల్లూరు మండల విద్యుత్ వినియోగదారులు పాల్గొని వారి సమస్యలను ఫారం చైర్మన్ కి వినతి పత్రాలు అందించారు. మొత్తం18 సమస్యలు చైర్మన్ కి తెలియజేశారు. ఇందులో కొన్ని సమస్యలను అక్కడకక్కడే హాజరైన విద్యుత్ అధికారులను అడిగి వెంటనే పరిష్కరించారు. తెల్లగావారం గ్రామంలో ఇళ్లమీద నుంచి వెళు తున్న11 కెవివైర్లు రోడ్డు పక్కకు మార్చాలని వినతిపత్రం ఇచ్చారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో విద్యుత్ మిడిల్ ప్లేస్ ఏలాడగా ఉండి లెన్సులు సరిచేయాలని అలాగే కరెంటు బిల్లులను సరిచేయమని శ్రీనివాసరావు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో కె.రమేష్,దేవేంద్ర, విద్యుత్ అధికారులు,డిఇ సత్తుపల్లి రాములు,ఎస్సే ఓ ఖమ్మం శ్రీధర్, ఏడిఈ,ఎన్ సతీష్,పెద్ద కోరుకొండి, కల్లూరు పెనుబల్లి,లంకపల్లి సబ్ ఇంజనీర్లు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**మందమర్రి,నవంబర్19(సూర్యరేఖ)** పేదరికం నిర్మూలన,రైతు,పేదల సంక్షేమ పథకాలపై కృషి చేసిన భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని,భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు మందమరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పలుమార్లు విజయకేతనం ఎగురవేసిందని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఈ దేశంలో పేద ప్రజలు ఉండద్దనే ఉద్దేశంతో గరీబ్ హఠావో అనే నినాదంతో పేద



ప్రజల్లోకి వెళ్లి వారికి అవసరమైనటువంటి రోటి కపడ మఖాన్ ప్రజలకు తిండికి,బట్టకు,ఇల్లుకు ఎలాంటి లోటు ఉండకూడదనే ఉద్దేశంతో వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు.ఇందిరమ్మ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని అందుకే పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని తెలియజేశారు.పేద ప్రజల సంక్షేమం కోరిన ఏకైక ప్రధాన మంత్రి ఇందిరమ్మ అని కొనియాడారు. రానున్న రోజులలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నెన్నో పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి

## ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర..

## రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి

**మెదక్,నవంబర్19(సూర్యరేఖ)** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు,మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకాటి శ్రీహరి,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు.ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ



చీరల పంపిణీ చేపట్టండన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు శిల్పారామంలో 3ఎకరాల్లో ఇందిరా మహిళాశక్తి బజార్ ఏర్పాటు చేశాం.. ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్9వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.మార్చి1నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం



నిర్ణయించిందన్నారు.వీసీ అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న13 వేల స్వయం సహాయక సంఘాలలో 1,లక్ష 35 వేల మంది సభ్యులు ఉన్నారని,ఇందిరమ్మ చీరల పంపిణీ జరగాలన్నారు.ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు.మండల స్థాయి,గ్రామ స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు.ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తామన్నారు ప్రతీ గ్రామంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాంకి ఇంచార్జిలను పెట్టాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను,ఫేషియల్ రికగ్నిజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు.ఈ వీసీలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు,డిపిఓ యాదయ్య,డీపీఎంలు, ఏపీఎంలు,జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చాపపిల్లల పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా..



**ఖమ్మం జిల్లా,నవంబర్19(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఉచిత చేప పిల్లలను కల్లూరు వ్యవసాయ మార్కెట్ నందు చైర్మన్ భాగం నీరజచౌదరి,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ ఆదేశాలనుసారం పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.మండలంలోని మత్స్య సహకార సంఘాలకు బుధవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 5 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు.పేరువంచ పెద్ద కోరుకొండి చెన్నూరు కల్లూరు చంద్రుపట్ల సహకార సంఘాల సభ్యులకు చేప పిల్లలను ప్రభుత్వం ద్వారా అందించారు.చేప పిల్లలను మండలంలోని బత్తులపల్లి చంద్రుపట్ల చెన్నూరు చిన్న కోరుకొండి,కల్లూరు,ఖాన్ ఖాన్ పేట కొర్లగూడెం లక్ష్మీపురం నారాయణపురం పేరువంచ రఘునాధగూడెం గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులలో చేపలను ఆయా సంఘాల సభ్యులు వదిలారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖఫీల్డ్ అసిస్టెంట్ టి.రాజేష్,ఫీల్డ్ మెన్లు బెనర్జీ బాబురావు వెంకటరమణ మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు,మరియు బాలశౌరి,సభ్యులు పాల్గొన్నారు

## పేద ప్రజల సంక్షేమానికి గరీబి హఠావో నినాదాన్ని ఇందిరమ్మ తెచ్చింది..

నాగారం వేణుగౌడ్



**నాంపల్లి,హైద్రాబాద్, నవంబర్19(సూర్యరేఖ)** ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్వాన్ కార్యాలయంలో నివాళులర్పించారు. ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం సీనియర్ నాయకులు గుడిమల్కా పూర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణుగౌడ్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాగారం వేణుగౌడ్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని,పేద ప్రజల సంక్షేమానికి గరీబి హఠావో నినాదాన్ని తీసుకువచ్చారని,ఆమెకు అనేక భాషలలో ప్రావీన్య రాలని,తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారన్నారు. కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాగారం వేణుగౌడ్ తెలిపారు.

## వీధి కుక్క దాడిలో చిన్నారులకు గాయాలు.. పరిస్థితి విషమం





**ఖమ్మం జిల్లా,నవంబర్19 (సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని హనుమతండా గ్రామంలో సోమవారం ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేశాయి.దీంతో చిన్నారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. చిన్నారులు తీవ్రంగా గాయపడడంతో ఒకరు ఖమ్మం,మరొకరు హైదరాబాదు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి..హనుమతండ గ్రామంలో ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా బానోతు పల్లవి ఒకటిన్నర సంవత్సరం,బానోతు ధమని(4),ఇరువురు వారి ఇండ్ల ముందు ఆడుకుంటూ ఉండగా వీధి కుక్కలు ఇద్దరిపై దాడి చేశాయి.చిన్నారులు కేకలు వేయడంతో ఇరుగుపొరుగు కుక్కలను వెంటాడటంతో కుక్కలు పరిగెత్తాయి.వెంటనే తల్లిదండ్రులు సమీప ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి విషమించటం వలన బానోత్ దామని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. పల్లవిని ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వీధి కుక్కలు భయంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కుక్కల నియంత్రణకు ప్రణాళికలు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులను కోరుతున్నారు.

# బారతీయ మజ్దూర్ సంఘ్ డిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనవిజయం





**బి.ఎం.ఎస్.కనివిని ఎరుగని రీతిలో ఘనవిజయం. సాదించింది..**

**ఉప్పల్,నవంబర్19(సూర్యరేఖ)** బిఎంఎస్ కార్మికులకు చేసినటువంటి పనులను గుర్తించి 14 సంవత్సరాల తరువాత కూడ 4 అగ్రిమెంట్ల చేసిన కార్మికుల మధ్యలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా (బి.ఆర్.టి.యు)పైన11ఓట్లు మెజారిటితో ఘన విజయం సాదించింది.కార్మికులకు మెరుగైన అగ్రి మెంట్స్ కార్మికుల సంక్షేమ ఫలితాలు కార్మికుల హక్కులు కాపాడడం వలన కార్మికులు బిఎంఎస్. కు తిరుగులేని పట్టం కట్టడం జరిగింది. రాబోవు కాలంలో కార్మికులకు మెరుగైన ఒప్పందం చేసి కార్మికుల పక్షాన ఎల్లవేళల ఉంటామని బిఎంఎస్ తెలియచేసింది. ఈ సంబరాలలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,బిజెపి నాయకులు, విజయం సాధించిన సభ్యులు యాదగిరి,సంపత్, జల్లా సతీష్, కదీర్, వెంకటయ్య, సాధయ్య మహేష్ ఆగయ్య,పున్నమి వెంకటేష్, దశరథ్ జహంగీర్ ప్రకాష్ కె.విజయ్ కుమార్ శ్రీకాంత్, బిక్షపాతి బాలరాజ్ భాగ్య ఎసమ్మ అరుణ భాగ్యమ్మ అభిషేక్ అనురాధ రమ స్వరూప, నాగమణి ఆండాల్,ఎన్.లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పని చేయాలి

ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం..

మెదక్ లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి..

69లక్షల59 వేలతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు..

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు





**మెదక్,నవంబర్19(సూర్యరేఖ)** జిల్లా అభివృద్ధి సమన్వయ,మానిటరింగ్ కమిటీ (దిశ )సమీక్ష సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,డిఆర్ఓ భుజంగరావు డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి,పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం,బడ్జెట్ వినియోగం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు.గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలపై వివరమైన చర్చ జరిగింది.జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర పథకాలు వ్యవసాయ విద్య, ఆర్ అండ్ బి,పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి,రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంతమైన అమలు,ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని,ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు.సమావేశంలో చర్చించిన నూతన అంశాలు,పరిష్కరించాల్సిన సమస్యలు,శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ... అధికారులందరూ సమన్వయంతో పనిచేసి,మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీలో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీశాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డి.జి రోడ్డుకు సంబంధించి గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి.పి.ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో1000 గజాల స్థలంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు.జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ



పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని పీడీఎల్ పటాన్ చేరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సిఎస్ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగిందన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హైస్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు 69 లక్షల 59 వేల రూపాయలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రఘునందన్ రావు కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...దిశ మీటింగ్లో చర్చించిన అంశాలను,సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,డిఆర్ డిఓపి డి.శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూర్ మండలం గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు..



**బెల్లంపల్లి,నవంబర్19(సూర్యరేఖ)** తాండూర్ మండలం మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య వెల్లడించిన వివరాల ప్రకారం..గోలేటి ప్రాంతానికి చెందిన అడ్డూరి జగన్, జంగంపల్లి ప్రశాంత్ అనే ఇద్దరు యువకులు మాదారం వన్ ఇంక్లైన్ సమీపంలో గంజాయి తీసుకువస్తున్నారని సమాచారం అందింది.సూచనతో వెంటనే మాదారం ఎస్సై సౌజన్య సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని,ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.వారివద్ద నుండి 120 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.గంజాయి లేదా ఇతర నిషేధిత పదార్థాల విక్రయం ఎక్కడైనా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ దేవయ్య పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు అదృశ్యంపై ప్రభుత్వం స్పందించాలి..

నిర్లక్ష్యానికి కారకులైన అధికారులను సస్పెండ్ చెయ్యాలి..

ఇద్దరు విద్యార్థులను వెతికి తల్లిదండ్రులకు అప్పగించాలి..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్ 19(సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా తాండూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల నుండి అదృశ్యమైన హర్షవర్ధన్(9వ తరగతి) వినయ్ (8వ తరగతి) అనే ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లలు కనిపించడంలేదని పాఠశాల ముందు కంటతడి పెట్టుకుంటున్న తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన గురుకుల పాఠశాల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్వాన్ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు గంజి రఘునాథ్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ...మా పిల్లలు ఎక్కడా అని అడిగితే జూమ్ మీటింగ్ లో బిజీగా ఉన్నామని సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్న వారిని పాఠశాల లోపలికి అనుమతి ఇవ్వడంలేదని కుటుంబసభ్యుల ఆవేదన వ్యక్తం చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు.సంబంధిత అధికారులను విధులనుండి సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,వారి పిల్లల ఆచూకీ కనిపెట్టి వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని గంజి రఘునాథ్ కోరారు.

## బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ.శారధ..





**రాజేంద్రనగర్,నవంబర్19 (సూర్యరేఖ)** బాల్యవివాహాలు చేయటం చట్ట వ్యతిరేక చర్యలు అని ఐసిడిఎస్ అత్తాపూర్ సూపర్వైజర్ ఏ.శారధ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఐసీడీఎస్ అత్తాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1929లోనే బాల్య వావాహల నిరోధక చట్టం అమలులోకి వచ్చిందన్నారు. 2006 నుంచి బాల్య వివాహల నిరోధక చట్టం అములులో ఉందని తెలిపారు.బాల్య వివాహల వల్ల ఆడపిల్లలకు ఎంతో నష్టం జరుగుతుందన్నారు.బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లకు అనేక ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయన్నారు. ఎవరైనా,ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 108,1098 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,రియాజ్ బేగం, సుజాత,అత్తాపూర్ ఎస్సై నాయుమ్ హుసేన్, అంగన్వాడీ టీచర్లు పుణ్యవతి,ప్రియాంక విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతి శ్రీవేంకన్న దివ్య సన్నిధిలో చెన్నాభత్ని లక్ష్మీనారాయణ పుట్టినరోజు వేడుక..



**నాంపల్లి,హైద్రాబాద్,నవంబర్19(సూర్యరేఖ)** మానస ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్,తెలంగాణ ఉద్యమ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,నాంపల్లి నియోజకవర్గం అసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నాభత్ని లక్ష్మీనారాయణ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంభం సమేతంగా తిరుమలలోని శ్రీకలియుగ ప్రత్యక్షదైవం శ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యదర్శనం గోవిందా నామస్మరణలతో పుట్టినరోజు వేడుక చేసుకోవడం జరిగింది.

# వయోవృద్ధులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు తోడ్పాటు అందివ్వాలి





నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్19 (సూర్యరేఖ) వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని,వారు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడిపేందుకు మనందరం వారికి తోడ్పాటు అందివ్వాలని నారాయణపేట ఆర్డీఓ రామచంద్రనాయక్ కోరారు.అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహిళా,శిశు,దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుకలు -2025 కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంట్లో ఉన్న వయోవృద్ధుడు ఒక జ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు.ముసలోళ్ళు అయిపోయారు వాళ్ళేకేం తెలుసులే అనే ధోరణి అందరిలో ఉంటుందని,ఈ అభిప్రాయాన్ని తాను ఏకీభవిస్తానని అన్నారు. కానీ వారి అనుభవం నేర్పిన పాఠాలముందు మనం దేనికి సరితూగం అన్నారు. ఏ తల్లిదండ్రి అయినా తమ పిల్లలు తమ వృద్ధాప్యంలో తమకు ఏదోచేస్తా రని ఆశించరని, తమ కొడుకులు గొప్పగా ఉండాలని,కీర్తి ప్రతిష్టలతో జీవించాలని కోరుకుంటారని తెలిపారు.కానీ ఈ మధ్య పత్రికలలో డబ్బు కోసం తల్లిని చంపిన తనయుడు,ఆస్తి కోసం తండ్రిని కడతేర్చిన తనయుడు అనే వార్తలు వస్తుండటం చూసి ఎంతో బాధ కలుపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబంలో తల్లి తండ్రి,కొడుకు కోడలు మనవడు, మనవరాలు ఇలా అందరూ కలసి ఉండటంలో ఉన్న ఆనందం వేరేలా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వయోవృద్ధులకు కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆర్డీఓ సూచించారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం సిటిజన్ యాక్ట్ లో ఉందని ఆయన చెప్పారు.పిల్లలకు ఇచ్చిన ఆస్తిని వయోవృద్ధులు తిరిగి తాము పొందే అవకాశం ఆయాక్ట్ కల్పిస్తుందని తెలిపారు.అలాగని అందరూ అలా ఉంటారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ వయోవృద్ధులను పట్టించుకోకుండా,వారి పోషణ భారంచూసుకోకుండా ఉండే వారిపై ఆర్డీఓకార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి వయోవృద్ధులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ ఫణికుమార్ మాట్లాడుతూ..మీకు,మీ వయసుకు ఉన్న అనుభవం ముందు ఏమీ మాట్లాడలేను అన్నారు.వయోవృద్ధులు తమ శక్తి మేరకు చిన్న చిన్నఆరోగ్య చిట్కాలు,వ్యాయమం, నడక వంటివి చేయాలని,జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఒక పార్కు ఉందని గుర్తు చేశారు.వయోవృద్ధులు తమకు ఎలాంటి సమస్య ఉన్నా ఎల్డర్ లైన్ 14567టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.సీనియర్ సిటిజన్స్ ఆత్మారాం ఏడికే, సుదర్శన్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి క్లుప్తంగా వివరించారు.ఒకరిద్దరు సీనియర్ సిటిజన్స్ జిల్లా కేంద్రంలో ఏదైనా ప్రభుత్వ స్థలం ఉంటే అందులో వయోవృద్ధుల సంక్షేమ భవనాన్ని నిర్మించే ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథులందరూ బహుమతులను అందజేశారు. కార్యక్రమ అనంతరం వయోవృద్ధులకు భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్,ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. మల్లికార్జున్,డీడబ్ల్యుఓ ఉద్యోగులు సాయి,డిసిపివో కరిష్మా, చైల్డ్ లైన్ సమన్వయకర్త నర్సింలు, భారతి,సఖి కేంద్రం,వృద్ధాశ్రమం సిబ్బంది,అంగన్ వాడీ సూపర్ వైజ ర్లు,టీచర్లు పాల్గొన్నారు.

# మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి..కాపాడండి

**మంత్రి శ్రీధర్ బాబు,మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,లకు విన్నపించిన రంగారెడ్డి జర్నలిస్టులు**





మణికొండ,నవంబర్19(సూర్యరేఖ) రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా,ల నేతృత్వంలో బుధవారం మణికొండలో మంత్రి శ్రీధర్ బాబు,మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,లకు విన్నపించారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు ప్రభుత్వ పథకాలు,ప్రజల సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాద్యతగా నిర్వహిస్తున్నారు. అయితే,జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు/హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్టులు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని హెల్త్ కార్డులతో పాటు,భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత,వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించాలని కోరారు.హెల్త్ కార్డ్ పని చేయకపోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గ వి6 రిపోర్టర్ నర్సింగ్ రావు గుండె పోటుకు గురై స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తక్షణం ఆదుకోవాలని కోరారు. అదేవిదంగా ఉద్యోగుల మాదిరిగా అందరికీ హెల్త్ కార్డ్ అమలు అయ్యేలా చూడాలని విన్నపించారు. ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య సీనియర్ నేతలు సూర్యనారాయణ రాజేందర్ రెడ్డి,రాజు,విష్ణు,రాము, శేఖర్ రెడ్డి,నరేందర్, బాలు,లక్ష్మినారాయణ,ఎం. విజయ్ తదితరులు ఉన్నారు.

# మురుగు సమస్యలకు గుడ్‌బై.. అస్మత్‌పేట్ బస్తీకి అభివృద్ధి శుభదినం.

**ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిన యుజిడి లైన్ శంకుస్థాపన..**





బోయిన్‌పల్లి,నవంబర్19(సూర్యరేఖ) ఓల్డ్ బోయిన్‌పల్లి 119డివిజన్ అస్మత్‌పేట్ ముస్లిం బస్తీ అబ్రార్ నగర్‌లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ యుగుడి,లైన్‌కు శంకుస్థాపన జరగడంతో స్థానికుల్లో ఎల్లలు తెలియని ఆనందం వ్యక్తమైంది. పదే పదే కోరుకున్నా అమలు కాకపోయిన పనికి చివరకు శ్రీకారం చుట్టడంతో ఇక బస్తీకి కష్టాల నుంచి విముక్తి అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చుతూ కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ స్వయంగా రంగంలోకి దిగి యుజిడి లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు కూకట్‌పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ బాబా అజీమ్ నజీర్, సలీం చాంద్ ఆసిఫ్ అంజద్ అనీఫ్ బస్తివాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే నా మొదటి బాధ్యత,అభివృద్ధి పనులకు మరింత వేగం పెంచుతాం అని కార్పొరేటర్ నరసింహయాదవ్, స్పష్టం చేశారు.బస్తీలో మురుగు సమస్యలు,కాల్వల ఉపశమనం కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందని అధికారులు తెలిపారు.కొత్త డ్రైనేజీ లైన్ పూర్తయ్యాక ప్రాంతంలో ఆరోగ్య సమస్యలు,చెత్తనీటి సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు.బస్తీలో అభివృద్ధి అధ్యాయం ప్రారంభమైనట్లే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్19(సూర్యరేఖ) జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారి జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముగారి చేతుల మీదుగా అందుకున్నారు.జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ,జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు.ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు. బుధవారం తెలంగాణ సచివాలయం సీఎం ఛాంబర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి పాల్గొన్న ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్,డైరెక్టర్(ఆపరేషన్స్ -1),వినోద్ భార్గవ,కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి,సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా.సుధీర్ కుమార్,జలమండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..



నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్19 (సూర్యరేఖ) మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆధ్వర్యంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత దేశ తొలి మహిళా ప్రధాని,పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారత రత్న అవార్డు గ్రహీత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,ఆనాడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ,బోనస్ ప్రతి పేద వాడికి సంక్షేమ ఫలాలు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.పరమేష్ మండల అధ్యక్షులు,నల్గొండ శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు,తులసి రాజు యాదవ్,మనివర్ధన్ రెడ్డి పిన్నం చర్ల కాజన్న అక్షర స్కూల్ నాగేష్, దామోదర్ మాజీ అధ్యక్షులుసైకిల్ నరసింహ బుచ్చన్న,సాయి, రాఘవేంద్ర జహంగీర్,టైగర్ షాలు మనివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కొత్త ప్రొసీడింగులు పంపిణీ..



నారాయణపేట జిల్లాప్రతినిధి, నవంబర్19 (సూర్యరేఖ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మక్తల్ పట్టణంలోని రాష్ట్ర మంత్రి"డాక్టర్"వాకిటి శ్రీహరి నివాసం నందు సంగంబండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన గృహాలు నిర్మించుకొనుటకు కొత్త పోసిడింగ్ లు ఎక్స్ జెడ్ పిటిసి గవినోళ్ల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కట్ట సురేష్ కుమార్,కోళ్ల వెంకటేష్,ఏఎంసి డైరెక్టర్లు శాలం ఫయాజ్ పంచలింగాల నాగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరాల పంపిణీ

**నారాయణపేట జిల్లాప్రతినిధి,నవంబర్19 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి పేరిట “ఇందిరామహిళ శక్తి చీరల పంపిణీ” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సహచర మంత్రులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిరామకృష్ణరావుల,తో కలిసి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్

**అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని అన్నారు.18 సంలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి గ్రామంలోని మహిళ లకు చీరలపంపిణీ జరగాలన్నారు.ఈ పంపిణీ కార్యక్రమం లో అందరూ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళశక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడుతూ... ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామని తెలిపారు.ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని,ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీ సుకుందన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు.



నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాల న్నారు.పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ”కార్యక్రమం నిర్వహించాలని సీఎం సూచించారు.ప్ర తి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు.ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా మహిళలనే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు అందజేయడం జరిగిందన్నారు.స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని,దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని చెప్పారు.రూ.554 కోట్ల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించామని,అలాగే మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు,సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేశాం అన్నారు.పాడి కొనుగోలు ద్వారా 80 కోట్లరూ పాయలు అర్జించేలా చేశాం అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు,శిల్పా రామంలో3 ఎకరాల్లో ఇందిరా మహిళాశక్తి బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన




ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమె జాన్తో సంప్రదింపులు చేస్తున్నామని అదేవిధంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని,కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలనీ సూచించారు.ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్నిపథకాలకి ఉపయోగపడాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని,అలాగే మార్చి1నుంచి 8వరకు పట్టణప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని,వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు.వీసీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క,రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ప్రిన్సిప ల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,సెక్ర టరీ దేవసేన తదితరులు మాట్లాడా రు.జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్,శ్రీను,డిఆర్డిఏ మొగులప్ప,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి,అన్ని మండల సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల నిర్మాణం,విద్యుత్ అమ్మకంలో సింగరేణితో ఎన్జీఈఎల్ సహకారం..

**గ్రీన్ ఎనర్జీతో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం..**


**మందమర్రి,నవంబర్19(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ పునరుద్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ వారి అనుబంధ కంపెనీ ఎన్జీ ఈఎల్ (ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్)తో ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది.బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు సంస్థ డైరెక్టర్లు,ఎన్జీఈఎల్ తరపున ఉన్నతాధికారులు ఆర్.మౌర్య,బిమల్ గోపాలచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని, జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని,ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని,అలాగే సోలార్ విద్యుత్తును5వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని, మణుగూరు వద్ద జియోథర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని,గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీ తోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్జిఈ ఎల్ కంపెనీతోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శు భ పరిణామం అని అన్నారు.గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామ న్నారు.భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలో నూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్జీఈఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవల ప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, హెడ్(సివిల్ ఇంజినీరింగ్)ఆర్ఆర్ మౌర్యలు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ



పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని, ఇరువురి పరస్పర సహకారం,భాగస్వామ్యంతో దేశ విదేశా ల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఒప్పందం అనంతరం ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహిస్తామ ని ఇరు పక్షాలకు లాభదాయకమైన ప్రాజెక్టులను ఎంపిక చేసి నిర్మాణం చేయడం జరుగుతుంద న్నారు.13 దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణితో కలిసి నడవడం ఆనందంగా ఉందని అన్నారు. సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎంఎం తిరుమలరావు, ఈడీ (ఎన్టీపీసీ)చిరంజీవులు,జీ ఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్)తాడబోయిన శ్రీనివాస్,జీఎం విశ్వనాథ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య ఒప్పందంపై మంచి వార్త

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం న్యాయంగా, సమానంగా, సమతౌల్యంగా ఉంటే ‘మీరు ఒక మంచి వార్త వింటార’ని వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. మన రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందనీ స్పష్టం చేశారు. వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయని మంగళవారమిక్కడ జరిగిన ‘ఇండో-యూఎస్ ఎకనమిక్ సమిట్’లో గోయల్ తెలిపారు. ‘భారత్ తన ప్రజలు, వ్యాపారాల ప్రయోజనాలను రక్షించుకోవాలి. రైతులు, మత్స్యకారులు, చిన్న పరిశ్రమలకు ఇబ్బంది రాకుండా చూసుకోవాలి. ఈ విషయంలో సరైన పరిష్కారం లభించినపుడే, అది న్యాయమైన, సమానత్వ, సమతౌల్య ఒప్పందం అవుతుంద’ని మంత్రి వివరించారు. ‘ఒక్కోసారి కుటుంబంలో కూడా గొడవలు వస్తుంటాయి. కాబట్టి ఇరు దేశాల మధ్య ఒప్పందం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేద’ని అన్నారు. అమెరికాతో ఎల్పీజీ దిగుమతి ఒప్పందం ఏళ్లపాటు ఉండొచ్చని సంకేతాలిచ్చారు. భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలోనే జరుగుతుందని ట్రంప్ ప్రభుత్వాధికారి ఒకరు పేర్కొన్నారు. ‘అవును. ఒప్పందానికి చాలా దగ్గరలో ఉన్నాం’ అని నేషనల్ ఎకనమిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాసెట్ పేర్కొన్నారు. ‘రష్యాతో భారత సంబంధాల వల్ల సంక్లిష్ట పరిస్థితి అయితే వచ్చింది. అయినప్పటికీ మేం ఆశాభావంతోనే ఉన్నాం. ఎందుకంటే భారత్-అమెరికా మంచి స్నేహితులు. త్వరలోనే ఒప్పందం జరగొచ్చ’ని అన్నారు.



ఎఫ్‌డీఐ, ఎఫ్ఐఐలను ఆకర్షించేందుకు సమావేశాలు: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ), విదేశీ సంస్థాగత పెట్టుబడుల(ఎఫ్ఐఐ)ను ఆకర్షించడం కోసం పలు వర్గాలతో గోయల్ సమావేశం నిర్వహించారు. మరింత వేగవంతంగా, సరళంగా, సమర్థంగా ఈ ప్రక్రియలను నిర్వర్తిస్తామన్నారు. పెట్టుబడులతో ఉద్యోగ సృష్టితో పాటు కొత్త సాంకేతికతలను తీసుకురావొచ్చని, పరిశోధన-అభివృద్ధికి ఊతం లభిస్తుందని, ఆవిష్కరణలకు వీలు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ధర్మారం చెరువులో చేప పిల్లలను వదిలిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,నవంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చెరువులలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా బుధవారం రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం పెద్ద చెరువులో మూడు రకాల చేప పిల్లలను గ్రామ కార్యదర్శి మహేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం ఆధ్వర్యంలో చేప పిల్లలు చెరువులో వదిలే కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ధర్మారం చెరువులో దాదాపు 176200 చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది భరత్ కుమార్,మహేష్,హాజీ పాషా పట్టేరి నాగరాజు,పిట్ల సిద్దయ్య,బద్రి సిద్ధ రాములు కృష్ణ,సుందరయ్య, నారాయణ,నరసయ్యతో పాటు గ్రామ పెద్దలు ముదిరాజ్ సంఘం సభ్యులు,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు..



**రామయంపేట,నవంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆమె జయంతి సందర్భంగా టిపిసిసి సభ్యుడు చౌదరి సుప్రభాతరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...మెదక్ పార్లమెంటు సభ్యులుగా ఇందిరాగాంధీ ప్రాతినిథ్యం వహించి,దేశవ్యాప్తంగా దేశంలో అనేక సేవా కార్యక్రమాలు ఆమె చేపట్టిందన్నారు.అప్పట్లో మన ప్రాంతంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ,బీడీఎల్ ఫ్యాక్టరీ బిహెచ్ఇఎల్ లాంటివి ఆమె చొరవతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ఆశయ సాధన కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ఆధ్వర్యంలో ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఇందిరాగాంధీ మరియు రాజీవ్ గాంధీ ఆశయాలను అయన కొనసాగిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాయంపేటలో మున్సిపల్ సిబ్బందికి ఎస్ డబ్ల్యూఎం మార్గదర్శకాలపై అవగాహన..

**ఓరియంటేషన్ తరగతితో కమిషనర్ సూచనల అమలు వేగవంతం..**



**రామాయంపేట,నవంబర్19(సూర్యరేఖ)** కమిషనర్ సూచనల మేరకు రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో శనివారం డోర్ స్థాయిలో ఘనంగా ఓరియంటేషన్ తరగతి నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యూఎం)ను మరింత పటిష్టం చేయడం,మూల విభజనను శాస్త్రీయంగా అమలు చేయడం లక్ష్యంగా ఈ తరగతిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ట్రా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సిహెచ్.దిలీప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,వ్యర్థాలను డ్రైవెట్ విభజన పద్ధతి,డోర్ కలెక్షన్ విధానం,హౌస్‌హెూల్డ్ లెవెల్‌లో అనుసరించాల్సిన నిబంధనలపై సిబ్బందికి వివరించారు.సంస్థ ప్రతినిధులు ఎస్.ఉదయ్, దేవేందర్ ఎస్ డబ్ల్యూఎం అమలు తీరు,ఫీల్డ్‌లో ఎదురయ్యే సవాళ్లు,వాటికి పరిష్కార మార్గాలపై సూచనలు అందించారు. కార్యక్రమాని కి హాజరైన కమిషనర్ రఘువరన్ మాట్లాడుతూ...మున్సిపల్ సిబ్బంది ఆర్పీలు తమ పనితీరును మరింత బలోపేతం చేసి ప్రజల్లో వ్యర్థ విభజనపై అవగాహన పెంచాలని సూచించారు.పట్టణ పరిశుభ్రత పెంపునకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,ఆర్పీలు, సంబంధిత విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మరో మోసం.. మొన్న అదితీ ఇప్పుడు శ్రియ

టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత ఏది నిజమో ఏది అబద్ధమో అర్థం కావట్లేదు. ఎందుకంటే మన పేరుని, ఫోన్ నంబర్లని ఎంతలా మోసాలకు ఉపయోగిస్తున్నారో చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు టాలీవుడ్ హీరోయిన్లు కూడా ఇలాంటి ఓ స్కామ్ బారిన పడుతున్నారు. రెండు రోజుల క్రితమే హీరోయిన్ అదితీ రావు హైదరీ తన పేరుతో వాట్సాప్‌లో మోసం జరుగుతుందని బయటపెట్టగా.. ఇప్పుడు ఇదే తరహాలో తన పేరుతోనూ జరుగుతోందని శ్రియ పోస్ట్ పెట్టింది. ఇప్పుడు ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం శ్రియ ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో ఓ తన ఫొటోతో ఉన్న ఫోన్ నంబర్ స్క్రీన్ షాట్ తీసి పెట్టింది. ఇది తన నంబర్ కాదని, తన పేరుతో సెలబ్రిటీలకు మెసేజ్ చేసి వాళ్ల టైమ్ వేస్ట్ చేయొద్దని పేర్కొంది. తాను అభిమానించే వ్యక్తులకు.. కలిసి సినిమాలు చేయాలని ఉందని చెబుతూ సదరు వ్యక్తి ఫేక్ వాట్సాప్ ఖాతా నుంచి మెసేజులు పెడుతున్నాడని, ఇది తన దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చింది. దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. శ్రియ కెరీర్ విషయానికొస్తే అప్పట్లో తెలుగు, తమిళ, హిందీలో హీరోయిన్‌గా చేసింది. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్, ఐటమ్ సాంగ్స్ చేస్తోంది. ఈ ఏడాది 'మిరాయ్'లో తల్లిగా ఆకట్టుకుంది. ప్రస్తుతం 'నాన్ వయలెన్స్' అనే తమిళ మూవీ చేస్తోంది.

## నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం: నాగచైతన్య



"ఒక నటుడిగా, ప్రేక్షకుడిగా నాకు లవ్‌స్టోరీ సినిమాలంటే పిచ్చి ఇష్టం. కోవిడ్ తర్వాత అందరూ యాక్షన్ , సినిమాటిక్ యూనివర్స్, కొత్త వరల్డ్ నేపథ్యంలో వచ్చే సినిమాలకే ప్రేక్షకుల ఆదరణ ఉంటుందని చెప్పారు. కానీ ప్రేమకథలు థియేటర్స్‌లోకి వస్తే, విజయాలు సాధిస్తాయని ఇటీవల మరోసారి ప్రూవ్ అయ్యింది. లవ్‌స్టోరీస్ టైమ్‌లెస్" అని చెప్పారు నాగచైతన్య. ప్రియదర్శి, ఆనంది జంటగా, సుమ కనకాల కీలక పాత్రలో నటించిన చిత్రం 'ప్రేమంటే..'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా సమర్పణలో పుస్కూర్ రామ్మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నాగచైతన్య, దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా హాజరై, బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. తొలి టికెట్‌ను రూ.లక్షా పదహారువేల నూటపదహార్లకు కడివేలు సాయి కొనుగోలు చేశారు. నాగచైతన్య మాట్లాడుతూ%–% "ఇండస్ట్రీలో ఉన్న విలక్షణ నటుల్లో ప్రియదర్శి ఒకరు. స్మాల్, బిగ్ బడ్జెట్ చిత్రాలు.. హారర్, కామెడీ, యాక్షన్ , లీడ్ యాక్టర్, హీరో... ఇలా తను ఒక మంచి కెరీర్‌ను బిల్డ్ చేసుకున్నాడు. నవనీత్ ఓ ఫ్రెష్ లవ్‌స్టోరీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నందుకు హ్యాపీగా ఉంది. సుమగారు యాక్ట్ చేయడం ఓ సర్‌ప్రైజ్. ఈ టీమ్ అందరికీ శుభాకాంక్షలు" అని చెప్పారు. "ప్రియదర్శి మంచి సినిమాలు చేస్తూ వస్తున్నాడు. నవనీత్ టెన్షన్ లేకుండా కనిపిస్తున్నాడు. సినిమా బాగా వచ్చిందనుకుంటున్నాను. చిన్న సినిమాలు బాగా ఆడుతున్న టైమ్ ఇది. ఈ యంగ్ టీమ్ చేసిన ఈ చిత్రం సక్సెస్ సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు శేఖర్ కమ్ముల. "ఏషియన్స్ ప్రొడక్షన్స్ హౌస్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో నేను సినిమా చేసే అవకాశాన్ని ఫ్యాన్స్ ప్రేమ వల్లే పొందగలిగాను" అన్నారు ప్రియదర్శి. "పెళ్లయిన తర్వాత ఎంత కొట్లాడుకున్నా, ఎంత అరుచుకున్నా, ఒక చాయ్ తాగుతూ మాట్లాడుకుని ఎలా సాల్వ్ చేసుకోవచ్చు' అన్నదే ఈ సినిమా కథ" అని తెలి?రు నవనీత్. తెలుగు పరిశ్రమలోనివారిపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నవారిని హైపర్ ఆది విమర్శించారు. నిర్మాతలు సురేష్‌బాబు, జాన్వీ నారంగ్ మాట్లాడారు.

## ఏడాదిన్నర తర్వాత.. థియేటర్లలోకి అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్'




ఈ ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను పలుకరించింది అనుపమ పరమేశ్వరన్. 2025లో డ్రాగన్, పరదా, కిష్కింధపురి, జేఎస్‌కే.. జానకి వీ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ది పెట్ డిటెక్టివ్, బైసన్ సినిమాలతో మంచి హిట్స్ అందుకుంది. అనుపమ పరమేశ్వరన్ నటించిన తమిళ చిత్రం లాక్‌డౌన్ ఏఆర్ జీవా డైరెక్ట్ చేసిన ఈ మూవీ 2024 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడ్డది. ఫైనల్‌గా ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. అనుపమ పరమేశ్వరన్ చీకటి గదిలో దిగాలుగా పడుకున్న స్టిల్‌తోపాటు ఏదో తెలియని బాధలో, ఆలోచనలో ఉన్నట్టుగా ఉన్న లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి కేఏ శక్తివేల్ సినిమాటోగ్రఫర్. చార్లీ, నిరోషా, ప్రియా వెంకట్, లివింగ్ స్టన్, ఇందుమతి, రాజ్‌కుమార్, షామ్జి, లొల్లు సభా మారన్, వినాయక్ రాజ్, విధు, అభిరామి, రేవతి, సంజీవీ, ప్రియా గణేశ్, ఆశ ఇతర కీలక పాత్రల్లో నటించారు. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## రానా సతీమణి మిహికా కళాత్మక ఈవెంట్.. హైదరాబాద్‌లోనే తొలిసారిగా!

హైదరాబాద్ సరికొత్త ఈవెంట్‌కు వేదికగా నిలవనుంది. ఆర్ట్ కనెక్ట్ ఆధ్వర్యంలో సరికొత్త కాంటెపరరీ నౌ అనే కళాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 34 మంది సీనియర్ కళాకారుల కళలను ప్రదర్శించనున్నారు. హైదరాబాద్‌లో తొలిసారి ఈ ఈవెంట్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ ప్రదర్శన నవంబర్ 21 నుంచి 25 వరకు ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఉన్న స్పిరిట్ కనెక్ట్‌లో జరగనుంది. ఈ ఈవెంట్‌లో చెన్నైకి చెందిన అశ్వితాస్‌తో కలిసి ఓజాస్ ఆర్ట్, అసైన్, ఆర్చర్ ఆర్ట్ గ్యాలరీ, ఆర్ట్ అలైవ్ గ్యాలరీతో కలిసి ఆర్ట్ షోను ఆర్ట్ కనెక్ట్ హైదరాబాద్ ప్రదర్శించనుంది. ఇది కేవలం ఒక కళా ప్రదర్శన మాత్రమే కాదు.. కళలను ప్రతిబింబించడానికి, ప్రారంభించడానికి ఇదొక ఆహ్వానమని ఆర్ట్ కనెక్ట్ వ్యవస్థాపకురాలు, రానా సతీమణి మిహీకా దగ్గుబాటి తెలిపారు. ఈ సందర్భంగా అశ్విత డైరెక్టర్ అశ్విన్ ఈ రాజగోపాలన్ మాట్లాడుతూ.. 'ఆర్ట్ కనెక్ట్‌తో మా సహకారం ఆలోచనాత్మక, సాంస్కృతిక సంభాషణకు భాగస్వామ్యంలాంటిది. జ్ఞాపకశక్తి, గుర్తింపు, రూపంతో మాట్లాడే రచనలను ఎదుర్కొనే అరుదైన అవకాశాన్ని కాంటెంపరరీ నౌ అందిస్తుందని' అన్నారు.



## వా వాతియార్ తెలుగు టైటిల్ ఇదే.. హైప్ పెంచుతోన్న కార్తీ నయా లుక్

తమిళంతోపాటు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకడు కార్తీ ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం వా వాతియార్ నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్నాడు. ఉప్పెన ఫేం కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో తమిళంతోపాటు తెలుగులో కూడా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక కార్తీ సినిమాలకు తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉంటుందని తెలిసిందే. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ తెలుగు టైటిల్‌ను ఫిక్స్ చేసింది. ఈ చిత్రం తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్‌తో రిలీజ్ కానుంది. కార్తీ ఖాకీ చొక్కాలో స్టైలిష్ రెడ్ గాగుల్స్ పెట్టుకుని డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న పోస్టర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అన్నగారు వస్తారు చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. కార్తీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్‌గా నిలిచిన ఆవారా చిత్రం నవంబర్ 22న తెలుగులో రీరిలీజ్ కాబోతుందని తెలిసిందే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,